www.suryaa.com
సూర్య చిత్ర
www.suryaa.com
శుక్రవారం 14 జూన్ 2024











# కొణిదెలవారి లక్కీ లక్ష్మి

## క్లీంకారా రాకతో మారిన మెగా ఫ్యామిలీ అదృష్టం








# కొణిదెల వారి లక్కీ లక్ష్మీ

## క్లింకారా రాకతో మారిన మెగా ఫ్యామిలీ అదృష్టం

సాధారణంగా ఒక కుటుంబానికి ఇంట్లోకి కొత్త కోడలు అడుగు పెట్టినప్పుడు లేదంటే అమ్మాయి పుట్టినప్పుడు బాగా కలిసొస్తోందంటారు. లక్ష్మీదేవి ఇంట్లోకి అడుగు పెట్టిందని, ఇల్లు కళకళలాడుతోందని, కష్టాలన్నీ తొలిగిపోయాయని కుటుంబ సభ్యులు గర్వంగా, ఆనందంగా చెబుతుంటారు. అన్నీ శుభశకునాలే జరుగుతున్నాయనే సంతోషాన్ని కూడా పంచుకుంటారు. అంతేకాదు.. వారిని నెత్తిన పెట్టుకుంటారు. ఇవన్నీ మధ్య తరగతి వర్గాల్లోనే ఎక్కువ. కానీ, తెలుగు రాష్ట్రాల్లోనే కాదు.. చిత్రసీమలో పేరుగాంచిన ఓ కుటుంబానికి ఒక లక్కీ లక్ష్మీ తిరుగులేని విజయాలను అందించింది. లక్కీ గర్ల్? రాకతో ఆ కుటుంబం మరింత ఎత్తుకు ఎదిగినట్లుగా సంబురాల్లో పడింది.

### పుట్టినప్పటి నుంచే సంతోషం

2023, జూన్ 20 అనేది మెగాపవర్ స్టార్ రామ్ చరణ్, ఉపాసన దంపతుల జీవితంలో మరచిపోలేని రోజు. అదే రోజు క్లీంకార పుట్టుకతో తల్లిదండ్రులుగా జీవితంలో కొత్త అంకాన్ని ప్రారంభించారు. క్లింకారా.. మెగా కుటుంబంలోకి వచ్చిన తర్వాత ఏదైనా స్పెషల్? ఈవెంట్?గా చేస్తున్నారు. ఉపాసన పుట్టినరోజు సందర్భంగా క్లీంకార ఆగమనానికి సంబంధించిన హృదయానికి హత్తుకునే అందమైన వీడియోను సోషల్ మీడియాలో విడుదల చేశారు. క్లింకారా పుట్టి నెల రోజుల తర్వాత క్లీంకార వన్ మంత్ బర్త్ యానివర్సరీ వీడియోను టాలెంటెడ్ ఫిల్మ్ మేకర్ జోసెఫ్ ప్రతనిక్ డైరెక్ట్ చేశారు. ఈ వీడియోలో లెజెండ్రీ యాక్టర్ మెగాస్టార్ చిరంజీవి, ఆయన సతీమణి సురేఖా కొణిదెలతో పాటు ఉపాసన తల్లింద్రులు శోభా కామినేని, అనీల్ కామినేని సహా కుటుంబ సభ్యులందరూ ఉన్నారు. క్లింకారా రాకతో అందదరిలోనూ ఎగ్జయిట్‌మెంట్, ఆనందంతో ఉన్నారు. క్లీంకార పుట్టిన తర్వాత కుటుంబ సభ్యులు ఏదైనా పండుగ వాతావరణంలో చేసుకుంటున్నారు. వాటన్నింటినీ ఉంటున్నారు. రామ్ చరణ్ దంపతులు క్లింకారాకు సంబంధించిన ప్రతి మూమెంట్ సోషల్ మీడియా వేదికగా పంచుకుంటున్నారు. ఆగస్టు 15 ఇండిపెండెన్స్ డే సందర్భంగా క్లీంకార హ్యాపీ మూమెంట్స్ తో పాటు ఆ చిన్నారి జెండా ఆవిష్కరిస్తున్న ఫొటోస్ షేర్ చేశారు. దీంతో ఈ పిక్స్ క్షణాల్లో వైరల్ గా మారాయి. తన ఫస్ట్ ఇండిపెండెన్స్ డేని సెలబ్రేట్ చేసుకుంది క్లీంకార. ఈ సెలబ్రేషన్స్ అమ్మమ్మ, తాతయ్యలతో కలసి చేసుకోవడం విశేషం. ఫొటోలను ఉపాసన సోషల్ మీడియాలో షేర్ చేస్తూ అమ్మమ్మ, తాతయ్యలతో అమూల్యమైన క్షణాలు. క్లీంకార ఫస్ట్ ఇండిపెండెన్స్ డే అని ట్యాగ్ లైన్ రాసింది. దీంతో ఈ పిక్స్ చూసి మురిసిపోయారు.

### మెగా ఫ్యామిలీలో కలిసొచ్చిన క్లింకారా

మెగాస్టార్ చిరంజీవి కుటుంబానికి తాజాగా పరిస్థితులు అన్నీ కలిసొస్తున్నాయి. మెగాస్టార్ చిరంజీవి మనవరాలు క్లింకార కొణిదెల వారి కుటుంబానికి అదృష్టదేవతగా మారిందనే అభిప్రాయం సర్వత్రా వ్యక్తమవుతోంది. గతేడాది జూన్ 20వ తేదీన క్లింకార కొణిదెల రామ్ చరణ్, ఉపాసన దంపతులకు జన్మించింది. క్లింకార భూమిమీదకు రావడానికి కొద్దిరోజులు ముందు ఆర్ఆర్ఆర్ సినిమాలోని నాటునాటు పాటకు ఒరిజినల్ సాంగ్ కేటగిరిలో ఆస్కార్ అవార్డు దక్కింది. క్లింకార జన్మించిన తర్వాతే ఆమె బాబాయ్ వరుణ్ తేజ్.. లావణ్య త్రిపాఠిని వివాహం చేసుకున్నాడు. 2023 నవంబరు ఒకటో తేదీన వీరి పెళ్లి ఇటలీలో వైభవోపేతంగా జరిగింది. మనవరాలు ఇంట్లోకి అడుగుపెట్టిన తర్వాతే చిరంజీవికి పద్మభూషణ్ పురస్కారం దక్కింది. సినీ పరిశ్రమకు ఆయన చేసిన సేవలకుగాను కేంద్ర ప్రభుత్వం ఈ ప్రతిష్టాత్మకమైన అవార్డును ఆయనకు ప్రదానం చేసింది.






కూడా వీడియోల్లో, సోషల్? మీడియాల్లో అందంగా చూపిస్తూ వచ్చారు. ఇక, ఒక సందర్భంలో మెగాపవర్ స్టార్ రామ్ చరణ్ మాట్లాడుతూ "క్లీంకార పుట్టే సమయంలో మా అందరిలోనూ తెలియని టెన్షన్ ఉందని, అంతా సరిగ్గా జరగాలని మేం అందరూ ప్రార్థించామని, అందుకు తగినట్టే అన్నీ అనుకూలంగా మారి సరైన సమయం కుదరటంతో పాప ఈ లోకంలోకి అడుగు పెట్టిందని భావిస్తున్నట్లు సంతోషాన్ని వ్యక్తం చేసుకున్నారు. పాప పుట్టిన ఆ క్షణం మనసుకి ఆహ్లాదంగా, చాలా సంతోషంగా అనిపించిందని, పాప పుట్టటానికి పట్టిన 9 నెలల సమయం, అప్పుడు జరిగిన ప్రాసెస్ అంతా తలుచుకుని హ్యాపీగా ఫీలయ్యాం సంతోషంగా చెప్పుకున్న విషయం తెలిసిందే. ఇదే సందర్భంగా ఉపాసన కొణిదెల మాట్లాడుతూ "మా పాప ద్రావిడ సంస్కృతిలో భాగం కావాలని నేను కోరుకున్నానని ఆమె పేరుకి ముందు, వెనుక ఎలాంటి ట్యాగులను ఇవ్వవద్దన్నారు. ఆమె జీవితంలో ప్రతీ క్షణాన్ని ఆస్వాదించాలని, అందరితో కలిసి సంతోషంగా ఉన్న సమయానికి విలువ ఇవ్వాలని భావిస్తున్నట్లు ఉపాసన వెల్లడించారు.

### పంద్రాగస్టు గుర్తుందా

మెగా కుటుంబంలోకి వారసురాలు వచ్చినప్పటి నుంచే అంతా ఖుషీ ఖుషీ

### రాజకీయ మలుపు

మెగాస్టార్? చిరంజీవి కుటుంబం దశాబ్దాల కిందటే రాజకీయాల్లో అడుగుపెట్టింది. చిరంజీవికి ఉన్న అభిమానాన్ని రాజకీయ పదవులుగా మల్చుకునేందుకు ప్రజారాజ్యం పార్టీని స్థాపించిన విషయం తెలిసిందే. 2008లో ఆయన ప్రజారాజ్యం పార్టీని స్థాపించగా.. 2009లో ఉమ్మడి ఏపీలో 294 నియోజకవర్గాల్లో పోటీ చేసి 18 అసెంబ్లీ స్థానాల్లో గెలిచారు. ఆ తర్వాత 2011లో కాంగ్రెస్?లో విలీనం చేశారు. ప్రజారాజ్యం అయితే, ఆ తర్వాత చిరంజీవికి కేంద్రంలో పదవి ఇచ్చినా.. ఆ తర్వాత రాజకీయాలకు దూరంగా ఉన్నారు. అప్పటికే ప్రజారాజ్యం పార్టీలో చిరంజీవి, నాగబాబు, పవన్? కళ్యాణ్?, అల్లు అరవింద్? కీలకంగా ఉన్నారు. అప్పుడు పవన్? కళ్యాణ్? తెలంగాణలో చేసిన బస్సు యాత్ర అందరికీ గుర్తుండే ఉంటుంది.

రాజకీయాల్లో దూరంగా ఉన్న నేపథ్యంలో పవన్? కళ్యాణ్? 2014లో జనసేన పార్టీని స్థాపించారు. 2014 సాధారణ ఎన్నికల్లో బీజేపీ, టీడీపీతో జత కట్టారు పవన్?. 2019 ఎన్నికల్లో ఏపీలో 175 అసెంబ్లీ స్థానాల్లో పోటీ



చేస్తామని పవన్? ప్రకటించినా.. కూటమి

3వ పేజీ తరువాయి...

2వ పేజీ తరువాయి...

## లక్కీ లక్ష్మి

మెగా ప్రిన్సెస్, మెగా ఫ్యామిలీకి లక్కీ లక్ష్మిగా క్లింకార మారిందంటూ అభిమానులు కామెంట్లు పెడుతున్నారు. ఈ పాపను సోషల్ మీడియాకు దూరంగా పెంచాలని రామ్ చరణ్, ఉపాసన దంపతులు నిర్ణయించారు. అందుకే ఆమెకు సంబంధించి ఏ ఒక్క ఫొటోను సామాజిక మాధ్యమాల్లో షేర్ చేయలేదు. అయితే, క్లీంకార మెగా ఫ్యామిలీలోకి అడుగుపెట్టిన తర్వాత మెగా ఫ్యామిలీ తలపెట్టిన పనులన్నీ విజయవంతం అవుతున్నాయని, రామ్ చరణ్ గేమ్ ఛేంజర్ సినిమాతో బిగ్గెస్ట్ బ్లాక్ బస్టర్ హిట్ ను అందుకోవడం ఖాయమని ఆ కుటుంబంలో అభిప్రాయాలు వ్యక్తమవుతూ ఉండటం గమనార్హం. పవన్ కళ్యాణ్ త్వరలో తన సినిమాల షూటింగ్ లో పాల్గొననున్నారని తెలుస్తోంది.

## కేర్? టేకింగ్?

రామ్ చరణ్ కూతురుకు క్లీంకార పుట్టిన దగ్గర నుంచి మెగాస్టార్ ఫ్యామిలీకి బాగా కలిరావడం ఒకవైపు ఉంటే.. క్లింకారా కోసం మెగా ఫ్యామిలీ భారీగానే ఖర్చు పెడుతుంది. ఈ చిన్నారి ఫోటోను మాత్రం ఇంతవరకు రివీల్ చేయ లేదు. క్లీంకారను చూడాలని మెగా అభిమానులంతా ఈగర్‌గా ఎదురు చూస్తున్నారు. ఇప్పటికే చరణ్, ఉపాసన కూతురుతో బయటకు వెళ్లినా కూడా ఆ చిన్నారి ముఖాన్ని కనిపించకుండా జాగ్రత్త పడ్డారు. మెగాఫ్యామిలీ ఫంక్షన్స్ లోనూ ఈ చిన్నారి ముఖం కనిపించలేదు. ఉపాసన ఫోటోలను షేర్ చేసినా కూడా క్లీంకార ఫేస్ కనిపించకుండా లవ్ ఎమోజీలతో కవర్ చేసింది. మెగా




పవర్ స్టార్ రామ్ చరణ్, ఉపాసన దంపతులకు పాప జన్మించిన దగ్గర నుంచి మెగా ఫ్యామిలీతో పాటు మెగా ఫ్యాన్స్ కూడా ఆనందంలో తేలిపోతున్నారు. ఇదిలా ఉంటే కోసం ఓ కేర్ టేకర్ ను పెట్టుకున్నారు రామ్ చరణ్ ఉపాసన. రామ్ చరణ్ వరుసగా సినిమాలు చేస్తున్నారు. ఆయన తన సినిమాలతో బిజీగా ఉన్నారు. అటు ఉపాసన కూడా అపోలో హాస్పటల్ బాధ్యతలతో బిజీగా ఉండటంతో.. క్లీంకార కోసం ఓ ప్రముఖ కేర్ టేకర్ ను ఏర్పాటు చేశారు. ఆమె పేరు సావిత్రి.. ఈమె చాలా మంది సినీ సెలబ్రెటీల పిల్లాకు కేర్ టేకర్‌గా వ్యవహరించారు. బాలీవుడ్ లో కరీనా కపూర్ కొడుకుకు కూడా సావిత్రి కేర్ టేకర్‌గా వ్యవహరించారు. ముంబై వెళ్లి రామ్ చరణ్ దంపతులు సావిత్రిని కలిసి.. క్లింకారా కేర్? టేకింగ్?పై చర్చించారు. అంతే కాదు క్లీంకారను చూసుకుంటున్నందుకు సావిత్రికి ఏకంగా లక్షన్నర ఇస్తున్నారని తెలుస్తోంది. అలాగే కోట్ల రూపాయిలు వెచ్చించి క్లీంకార కోసం ఇంట్లోనే కొత్త ప్రపంచాన్ని నిర్మించారట ఉపాసన.

## రెండు కుటుంబాల మధ్య గ్యాప్? లేదని తేల్చిన క్లింకారా

రామ్ చరణ్,–ఉపాసన కుమార్తె క్లీంకార రాకతో మెగా కుటుంబంలో సంతోషాలు అంబరాన్నంటాయి. వీరిద్దరికీ వివాహమైన 11 సంవత్సరాల తర్వాత బిడ్డకు జన్మనిచ్చారు. క్లీంకార బారసాల వేడుకకు ఒక ప్రత్యేకత కూడా సంతరించుకోవడం విశేషం. ఈ వేడుకకు కొద్దిమంది సన్నిహితులు, బంధువులు హాజరయ్యారు. వేడుకకు వచ్చిన అతిథులు రామ్ చరణ్ ఉపాసన గారాలపట్టి కోసం విలువైన బహుమతులు తెచ్చారు. తెలుగు చలనచిత్ర పరిశ్రమలో యంగ్ టైగర్ జూనియర్ ఎన్టీఆర్ బంగారు కాయిన్స్ ప్రత్యేకంగా డిజైన్ చేయించి పంపించారు. అల్లు అర్జున్ తన మేనకోడలకు విలువైన కానుక పంపించారు. అయితే, మెగా కాంపౌండ్‌లో గొడవలు..? అంటూ వచ్చిన ప్రచారానికి క్లింకార బారసాల వేడుక తెర దించింది. అల్లు అర్జున్ తన కోడలికి బంగారు పలకను బహుమతిగా ఇచ్చారు. క్లాంకార పేరు, పుట్టిన వివరాలు వచ్చేలా పలకపై బంగారు అక్షరాలతో చెక్కించి ఇచ్చారు. ఇటీవలి కాలంలో మెగా, అల్లు కుటుంబాల మధ్య దూరం పెరుగుతోందంటూ ప్రచారం సాగుతుండగా.. ఈ వేడుకతో అంతా ఉత్తిదేనని తేలిపోయింది.



## క్లింకారా.. పేరు కోసం

మెగాస్టార్ చిరంజీవి మనవరాలు మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ కూతురు పేరు క్లింకారాగా నామకరణం చేశారు. మెగా ప్రిన్సెస్ కి ఏ పేరు పెడతారా అని మెగా అభిమానులు, సినీ అభిమానులు, సినిమా ఇండస్ట్రీ అంతా కూడా ఎంతో ఆత్రంగా ఎదురు చూసింది. ఇలాంటి సమయంలో పండగ లాంటి ఆ వేడుక మీద పేరు పెట్టారు. జూన్ 20వ తేదీ మంగళవారం నాడు తెల్లవారు జామున 1.49 నిమిషాలకు జన్మించిన ఈ అమ్మాయికి అన్ని రకాలుగా జాతకరీత్యా అన్ని చూసుకొని "క్లీంకార కొణిదెల" అనే పేరు పెట్టారు. ఆ పేరుని మెగాస్టార్ చిరంజీవి తన మనవరాలు పేరుని అనౌన్స్ చేశారు. అది వినగానే మెగా అభిమానులు సినిమా ఇండస్ట్రీ, సినీ అభిమానులు అందరూ కూడా మొదట ఆశ్చర్యపోయారు. పేరు చాలా వెరైటీగా ఉందని.. చాలా మోడల్ గా పెట్టారేమో అని అనుకున్నారు. కానీ ఈ పేరు వెరైటీ కాదు, మోడరన్ కాదు.. లలితా సహస్రనామాలు నుంచి తీసుకుని ఇంత చక్కటి పేరును పెట్టారు. లలితా సహస్రనామంలో ప్రతి నామానికి కూడా చక్కటి మీనింగ్ ఉంటుంది. ఆధ్యాత్మికంగా ఎంతో గొప్ప తనమైన ఆ నామాలలోంచి ఏ నామం పెట్టిన జన్మ ధన్యమే. "క్లీంకార" అనే పేరు ఆధ్యాత్మిక మేలుకొలుపును కలిగించి, పరివర్తన, శుద్ధి చేసే శక్తిని సూచిస్తుంది. ఇలాంటి మంచి పేరుని సెలెక్ట్ చేసుకోవడం నిజంగా మెగా కుటుంబంలో ఉన్న గొప్పతనాన్ని చూపించింది. అయితే ఈ పేరు సెలెక్ట్ చేసుకోవడంలో ఎవరు ఇష్టమై ఉంటుంది? ఎవరు దీనిని కోరుకుని ఉంటారు? అనే ఆసక్తి నెలకొన్నది. అయితే ఈ పేరు సెలెక్ట్ చేయడంలో.. రామ్ చరణ్ కి ఉపాసనకి పిల్లలు పుట్టాలని సురేఖ అమ్మవారికి దండం పెట్టుకుందని.. అందుకే లలితా సహస్రనామం నుంచి ఆ పేరును సెలెక్ట్ చేసిందని అంటున్నారు. అందుకే చిరంజీవి కూడా చెంచు ఆదివాసీ దేవత భౌరమ్మ దేవి ఆశీస్సులతో మాకు ముద్దుల మనవరాలు "క్లీంకార కొణిదెల" ని పరిచయం చేస్తున్నామని ఆయన చెప్పడం జరిగింది. అంటే అమ్మవారికి సురేఖ మొక్కుకొని ఉంటుంది అని అనుకుంటున్నారు. అలాగే పిల్లలకి పేరు పెట్టేటప్పుడు మన ఇంట్లో పెద్దవాళు ళ గాని, లేదా పూజారితో గాని పూజ చేయించి చెవిలో ఆ పేరుని మూడుసార్లు పలికించి.. ఆ తర్వాత ఆ పేరు అందరికీ బయటకు చెప్తారు. అయితే అందరూ కూడా మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ కూతురికి గ్రాండ్గా ఒక పెద్ద పండితులను పిలిపించి.. వాళ్లతో పూజలు చేయించి అప్పుడు వాళ్ళ నోటితోనే పలికిస్తారని అందరూ అనుకున్నారు. కానీ మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ కూతురు చెవిలో మొట్టమొదటిసారిగా చిరంజీవి "క్లీంకార కొణిదెల" అని మూడుసార్లు పలికి ఆ తర్వాత ఆ పేరుని ఆయన బయటకు చెప్పడం జరిగింది.

## ఖరీదైన డెలివరీ

ప్రతి మనిషి జీవితంలో పెళ్లి అనేది ఒక వేడుకైతే.. పిల్లల కలగడం ఒక అద్భుతమైన అనుభూతి. అటువంటి ఆనందం కోసం భార్యాభర్తలు తపిస్తారు. అందుకే వాళ్ళిద్దరూ కలిసి పిల్లల్ని అంత ప్రేమగా పెంచుకుంటారు. ఇది సామాన్యుల నుంచి సెలబ్రిటీస్ వరకు అందరికీ ఉండే ప్రేమ. మెగా పవర్ స్టార్ రామ్ చరణ్, ఉపాసన ల్లి చేసుకుని పది సంవత్సరాలైనా కూడా పిల్లల్ని కనకపోవడంతో అనేకమంది అనేక రకాల కామెంట్స్ చేయడం జరిగింది. అయినా కూడా రామ్ చరణ్, ఉపాసన ఎక్కడా దేనికి నిరుత్సా పడకుండా, కంగారు పడకుండా వాళ్లు అనుకున్న టైంకి అనుకున్నట్టే చేసుకున్నారు. పిల్లల్ని కనాలి అంటే ఒక ప్లానింగ్ ఉండాలని.. కెరీర్ మీద, వాళ్ళు టైం మీద కూడా వాళ్లకు ఒక నిర్ణయం రావాలని.. అన్ని ఫిక్స్ చేసుకొని.. అన్ని రకాలుగా ప్లాన్ చేసుకున్న తరవాతనే పండంటి ఆడపిల్లని కన్నారు. 2023, జూన్ 20వ తేదీ రాంచరణ్, ఉపాసనలకు ఆడపిల్ల కలిగింది. మెగా కుటుంబంలోకి మెగా ప్రిన్సెస్ రాకతో వాళ్ళందరి ఆనందానికి అవధులు లేకుండా పోయాయి. ఎంతో ఆనందంతో మెగా ప్రిన్సెస్ కు వెల్కమ్ చెప్పి..

## సెలబ్రేషన్స్

అయితే, ఉపాసన డెలివరీ గురించి కూడా ఒక ప్రధాన వార్తగా మారింది. ఉపాసన డెలివరీకి చాలా డబ్బు ఖర్చయిందని అంటున్నారు. కొందరైతే



అపోలో హాస్పిటల్ ఉపాసన సొంత హాస్పిటల్ నే కదా.. అందులో ఆమెకి ఎందుకు అంత ఖర్చవుతుంది? ఫ్రీ నే కదా అని కొందరు అంటున్నారు. అలా కాదని ఉపాసన డెలివరీ కోసం ఎక్కడెక్కడి నుంచొ స్పెషలిస్ట్ ని తీసుకొచ్చారు. పైగా ఉపాసన డెలివరీ జాయిన్ అయిన రూమ్ ఏ ఫ్లోర్ లో ఉందో.. ఆ ఫ్లోర్ మొత్తం ఖాళీ చేయించి కేవలం ఉపాసన గురించే ఏర్పాటు చేశారు. వేరువేరు దేశాల నుంచి స్పెషలిస్టను తీసుకువచ్చి ఇక్కడ ఆమెకు సరైన ట్రీట్మెంట్ చేయించి.. క్షేమంగా డెలివరీ అయ్యేలా చేశారు. అందుకే ఆమె మూడు రోజుల్లోనే ఎంతో చక్కగా నడుచుకుంటూ బయటికి ఆనందంగా బిడ్డను ఎత్తుకొని బాగా వచ్చిందనే టాక్?. ఉపాసన డెలివరీకి కోటిన్నర పైన ఖర్చయిందని టాక్?. కోటిన్నర డబ్బుంటే ఒక సామాన్యుడు జీవిత కాలం అంతా వెళ్ళిపోతుంది అని ప్రచారం వచ్చినా.. సెలబ్రిటీ ఖర్చుగా చూశారు. అలాగే ఈ ఖర్చు మొత్తం రామ్ చరణ్ పెట్టుకున్నాడని అంటున్నారు. ఉపాసన డెలివరీ ఖర్చు వాళ్ళ పుట్టింటి వాళ్ళు పెట్టుకోవాలి కదా రామ్ చరణ్ పెట్టుకోవడం ఏంటి? అనే ప్రశ్నలు కూడా వచ్చాయి. కానీ, మెగా ఫ్యామిలీ ఈ విషయంపై ఎక్కడా ఎలాంటి విషయాన్ని లీకు చేయలేదు.

సూర్య చిత్ర
www.suryaa.com
శుక్రవారం 14 జూన్ 2024

# కొణిదెల పవన్? కల్యాణ్? అను నేనే....

* మెగా ఫ్యామిలీలో భావోద్వేగ క్షణాలు
* ఎమోషనల్ అయిన చిరంజీవి, రామ్ చరణ్, అన్నా లెజ్నోవా

'పదేళ్లుగా పోరాటం.. ఎన్నో అవమానాలు.. మరెన్నో చీత్కారాలు. ఒకరి మీద కాదు యావత్ కుటుంబం మీద విమర్శలు.. వ్యక్తిగత దాడులు. పదేళ్ల కష్టానికి తగిన ప్రతిఫలం రానే వచ్చింది. అసెంబ్లీ గేటు కూడా తాకనీయం అనేవాళ్లను మట్టికరిపించి అసెంబ్లీలోకి డిప్యూటీ సీఎంగా అడుగుపెట్టబోతున్నారు. ఆయనే జనసేన అధినేత పవన్ కల్యాణ్. ఈ ఎన్నికల్లో పోటీ చేసిన అన్ని స్థానాల్లో అభ్యర్థులను గెలిపించుకుని చరిత్ర సృష్టించిన పవన్ కల్యాణ్ కూటమి అధికారంలోకి రావడంలోనూ ముఖ్య భూమిక పోషించి పొలిటికల్ పవర్ స్టార్ అయ్యారు. పవన్ కల్యాణ్ ఏపీ మంత్రిగా ప్రమాణ స్వీకారం చేయగా.. మెగా ఫ్యామిలీ సందడి మామూలుగా లేదు. అభిమానుల సంబరాలైతే ఊహకు అందనివే. పవన్ కల్యాణ్ ప్రమాణ స్వీకారం సందర్భంగా మెగా ఫ్యామిలీలో ఎన్నో అరుదైన దృశ్యాలు భావోద్వేగ క్షణాలు.. ఎమోషనల్ మూమెంట్స్ అందర్నీ కదిలించి వేశాయి.

ఆంధ్రప్రదేశ్లో కొత్త సర్కారు కొలువుదీరింది. ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు, మంత్రులుగా పవన్ కల్యాణ్, మరో 23 మంది ప్రమాణస్వీకారం చేసిన సంగతి తెలిసిందే. ఈ మహా ఘట్టానికి ప్రధాని నరేంద్రమోడీతోపాటు కేంద్ర హెూంశాఖ మంత్రి అమిత్ షా సినీ, రాజకీయ ప్రముఖులు హాజరైన సంగతి తెలిసిందే. స్టేట్? గెస్ట్?గా మెగాస్టార్ చిరంజీవి.. సూపర్ స్టార్ రజినీకాంత్ దంపతులు హాజరై ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు.

ఈ వేడుకకు మెగాఫ్యామిలీ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ప్రమాణ స్వీకారం కార్యక్రమంలో ఎమోషనల్ మూమెంట్స్ బయటపడ్డాయి. పవన్ కల్యాణ్ కుటుంబంలో అందమైన అనుభూతులను ఈ వేడుక నింపింది. ఉద్విగ్న క్షణాలు, ఆత్మీయ ఆలింగనాలు, భావోద్వేగాలకు ప్రమాణ స్వీకార వేదిక వేడుక అయ్యింది. పదేళ్ల తర్వాత మెగా కుటుంబంలో హ్యాపీ మూమెంట్స్ అని చెప్పుకోవాలి. ఒకవైపు అభిమానులతోపాటు మెగా ఫ్యామిలీలోని ప్రతీ ఒక్కరి కళ్లల్లోనూ ఆనందం వెల్లివిరిసింది. తమ్ముడు ప్రమాణ స్వీకారం చేస్తుంటే అన్న ఆనంద భాష్పాలతో కళ్లు చెమ్మగిల్లాయి. పవన్ కల్యాణ్ భార్య అన్నా లెజ్నోవా ఆనందంతో ఉబ్బితబ్బిబ్బయ్యారు. అన్నయ్య కుమారుడు రామ్ చరణ్ తేజ్ భావోద్వేగానికి గురయ్యాడు. ఈ ప్రమాణ స్వీకారానికి ప్రత్యేకంగా బస్సులో వచ్చిన మెగా కుటుంబంలోని ప్రతీ ఒక్కరిని కదిలించిన భావోద్వేగమే కనిపించింది. ఈ అద్భుత అరుదైన దృశ్యాలకు ప్రమాణ స్వీకార వేదిక వేడుకైంది.



పీఎంను తీసుకొచ్చిన తమ్ముడు... రామ్ చరణ్ ఎమోషనల్
జనసేన అధినేత పవన్ కల్యాణ్ ప్రమాణ స్వీకారం పూర్తి చేసి, మంత్రులు ప్రమాణ స్వీకారం సైతం పూర్తవ్వడంతో ప్రధాని నరేంద్రమోడీ వెళ్లియేందుకు సిద్ధం అవుతుండగా జనసేన అధినేత పవన్ కల్యాణ్ ఓ రిక్వెస్ట్ చేశారు.

## తమ్ముడి ప్రమాణ స్వీకారం.. అన్న ఆనందం

జనసేన అధినేత పవన్ కల్యాణ్ మంత్రిగా ప్రమాణ స్వీకారం చేస్తున్నంత సేపు తమ్ముడి వైపు మెగాస్టార్ చిరంజీవి తదేకంగా చూస్తూ ఉండిపోయారు. తమ్ముడిని చూస్తూ ఆనందంతో ఉప్పొంగిపోయారు. అంతేకాదు భావోద్వేగానికి గురయ్యారు. పవన్ కల్యాణ్ ప్రమాణ స్వీకారం చేసిన తర్వాత వేదికపై ఉన్న అందరికీ అభివాదం చేశారు. ఈ సందర్భంగా తన అన్న



మెగాస్టార్ చిరంజీవికి పాదాభివందనం చేశారు. ఈ సందర్భంగా చిరంజీవి పవన్ కల్యాణ్ను ఆశీర్వదించి ఆప్యాయంగా కౌగిలించుకున్నారు. ఈ అద్భుత దృశ్యాన్ని చూసిన జనసైనికులు తెగ సంబరపడిపోయారు.

అన్న దగ్గరకు పీఎంను తీసుకొచ్చిన తమ్ముడు... రామ్ చరణ్ ఎమోషనల్
జనసేన అధినేత పవన్ కల్యాణ్ ప్రమాణ స్వీకారం పూర్తి చేసి, మంత్రులు ప్రమాణ స్వీకారం సైతం పూర్తవ్వడంతో ప్రధాని నరేంద్రమోడీ వెళ్లియేందుకు సిద్ధం అవుతుండగా జనసేన అధినేత పవన్ కల్యాణ్ ఓ రిక్వెస్ట్ చేశారు. అన్నయ్య చిరంజీవి కలుస్తారని మోడీకి పవన్ కల్యాణ్ తెలియజేశారు. దీంతో ఒక చేత్తో పవన్ కల్యాణ్?ను పట్టుకుని ప్రధాని నరేంద్ర మోడీ స్వయంగా మెగాస్టార్ చిరంజీవి వద్దకు వెళ్లారు. మెగా బ్రదర్స్?ను దగ్గరకు తీసుకున్న ప్రధాని మోడీ గుండెలకు హత్తుకున్నారు. వారితో ప్రజలకు అభివాదం చేయించి ఇద్దరినీ అభినందించారు. చిరంజీవి.. పవన్ కల్యాణ్ గడ్డాన్ని పట్టుకుని ప్రధాని మోడీ ముందు తన తమ్ముడిని అభినందిస్తుండగా వీఐపీ గ్యాలరీలో ఉన్న రామ్ చరణ్ ఎమోషనల్ అయ్యారు. ఈ అద్భుత దృశ్యాలను చూసిన మెగా అభిమానులు ప్రధాని నరేంద్రమోడీతో ఉన్న బాండింగ్ తలచుకుని ఆనందంతో పరవశించి పోతున్నారు. అంతేకాదు ప్రధాని నరేంద్రమోడీ దగ్గరకు అన్నయ్యను తీసుకెళ్లడం కాదు.. అన్నయ్య దగ్గరకే ప్రధాని మోడీని తీసుకువచ్చారు.. పవన్ కల్యాణ్ శభాష్ అంటూ నెటిజన్లు అభినందనలతో ముంచెత్తుతున్నారు.

## డిప్యూటీ సీఎం అంటూ చిరంజీవి ట్వీట్

పవన్ కల్యాణ్ ప్రమాణస్వీకారం చేసిన తర్వాత ప్రముఖులకు మెగాస్టార్ చిరంజీవి సోషల్ మీడియా(ఎక్స్)లో భావోద్వేగభరిత ట్వీట్ పెట్టారు. 'ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా నాలుగో సారి ప్రమాణస్వీకారం చేసిన చంద్రబాబు, డిప్యూటీ సీఎం కొణిదల పవన్ కల్యాణ్, మిగతా మంత్రి వర్గానికి హార్దిక శుభాకాంక్షలు. ఆంధ్రప్రదేశ్ సర్వతోముఖాభివృద్ధికి అహర్నిశలు పాటుపడే అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటారని ప్రగాఢంగా విశ్వసిస్తున్నాను.. ఆశిస్తున్నాను' అని చిరంజీవి ట్వీట్ చేశారు.

## వీడియో తీస్తూ పరవశించిన అన్నా లెజ్నోవా

'కొణిదెల పవన్ కల్యాణ్ అనే నేను' అంటూ జనసేనాని పవన్ కల్యాణ్ ప్రమాణ స్వీకారం చేస్తుండగా స్టేజీ మొత్తం చప్పట్లతో మారుమోగింది. పవన్ కల్యాణ్ ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని అక్కడే ఉన్న తన భార్య అన్నాలెజ్నేవా వీడియో తీస్తూ అనందంతో మురిసిపోయారు. తన భర్త పవన్ కల్యాణ్ ప్రమాణం చేస్తుంటే ఉబ్బితబ్బిబ్బయిపోయారు. పవన్ కల్యాణ్ను తదేకంగా చూస్తూ లన్నా లెజ్నోవా పరవశించిపోయారు. అంతేకాదు తన భర్త ఎమోషన్ దృశ్యాలను సెల్ఫోన్లో బంధించేశారు. జనసేనాని పదేళ్ల కష్టానికి నేడు ఫలితం లభించింది. అన్నంత ఆనందంతో అన్నా లెజ్నోవా ఆనందంతో ఉప్పొంగిపోయారు.

## రేణుదేశాయ్ స్పెషల్ ట్వీట్

ఇదిలా ఉంటే జనసేనాని పవన్ కల్యాణ్ మాజీ సతీమణి రేణు దేశాయ్ సైతం ఎమోషనల్ పోస్ట్ చేశారు. పవన్ కళ్యాణ్కు సోషల్ మీడియా వేదికగా శు భాకాంక్షలు తెలియజేస్తూ పోస్ట్ చేశారు.'నా పిల్లలు వాళ్ళ నాన్న బిగ్గెస్ట్ డే రోజు అకీరా నందన్ పంచకట్టుతో, ఆధ్య ట్రెడిషనల్గా డ్రెస్ చేసుకొని ముద్దుగా రెడీ అయి వెళ్లారు. పవన్ కల్యాణ్ ఏపీ స్టేట్ కి, ప్రజలకు మంచి చేయాలని ఆశిస్తున్నాను' అంటూ రేణుదేశాయ్ విషెస్ తెలియజేశారు.





# ఈ వారం ఓటీటీ, థియేటర్ రిలీజ్‌లు

## సినిమా సందడి
## థియోటర్లలో కొన్ని.. ఓటీటీలో మరిన్ని

**ఇటీవల విడుదలైన గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి, గం గం గణేశా, భజే వాయు వేగం చిత్రాలు మంచి రివ్యూస్ అందుకున్నాయి. ఇక ఈ వారం మరిన్ని చిత్రాలు అడియన్స్ ముందుకు రాబోతున్నాయి. ఇటు థియేటర్లలో పలు చిత్రాలు రిలీజ్ అవుతుండగా.. ఇప్పటివరకు ప్రేక్షకులను ఆకట్టుకున్న సూపర్ హిట్ మూవీస్. సస్పెన్స్ థ్రిల్లర్ వెబ్ సిరీస్ ఓటీటీలో స్ట్రీమింగ్ కానున్నాయి.**

చాలా రోజులు గ్యాప్? తర్వాత థియోటర్లలో సందడి థియేటర్లలో మళ్లీ సిని మాల సందడి మొదలైంది. వేసవికాలం పూర్తిగా సైలెంట్ అయిన బాక్సాఫీస్.. ఇప్పుడు చిన్న, పెద్ద చిత్రాలతో ప్రేక్షకులను అలరించేందుకు రెడీ అయ్యాయి. ఎండలతో సమానంగా హీటెక్కిన రాజకీయాలు, ఆ తర్వాత క్రికెట్?పర్వం కొనసాగడంతో సినిమాల వైపు వచ్చిన ప్రేక్షకుడే లేడు. దీంతో సినిమాలకు దర్శకులు, నటులు కూడా కొంత గ్యాప్? ఇచ్చారు. ఒకవేళ చూద్దాం.. ఏమవుతుందిలే అంటూ తెరకెక్కిన సినిమాలు బోల్తా పడ్డాయి. అయితే, ఇటీవల విడుదలైన గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి, గం గం గణేశా, భజే వాయు వేగం చిత్రాలు మంచి రివ్యూస్ అందుకున్నాయి. ఇక ఈ వారం మరిన్ని చిత్రాలు అడియన్స్ ముందుకు రాబోతున్నాయి. ఇటు థియేటర్లలో పలు చిత్రాలు రిలీజ్ అవుతుండగా.. ఇప్పటివరకు ప్రేక్షకులను ఆకట్టుకున్న సూపర్ హిట్ మూవీస్. సస్పెన్స్ థ్రిల్లర్ వెబ్ సిరీస్ ఓటీటీలో స్ట్రీమింగ్ కానున్నాయి.

**మరీ ఈ వారం థియేటర్స్ లో..**


విజయ్ సేతుపతి.. మహారాజా.. కోలీవుడ్ స్టార్ మక్కల్ సెల్వన్ విజయ్ సేతుపతి ప్రధాన పాత్రలో నటిస్తున్న సినిమా మహారాజ. నిథిలన్ దర్శకత్వం వహిస్తున్న ఈ మూవీలో అనురాగ్ కశ్యప్, అభిరామి, మమత కీలకపాత్రలు పోషించారు. ఈ చిత్రాన్ని జూన్ 14న థియేటర్లలో విడుదల కానుంది.

**సుధీర్ బాబు హరోంహర..**

టాలెంటెడ్ హీరో సుధీర్ బాబు నటిస్తున్న లేటెస్ట్ మూవీ హరోంహర. జ్ఞానసాగర్ ద్వారక రూపొందించిన ఈ సినిమాలో సునీల్ కీలక పాత్ర పోషిస్తున్నాడు. చిత్తూరు జిల్లా కుప్పంలోని 1989 నాటి పరిస్థితుల నేపథ్యంలో తెరకెక్కించిన ఈ యాక్షన్ మూవీ జూన్ 14న రిలీజ్ కానుంది.

**రెండు సినిమాలతో చాందినీ చౌదరి..**

కలర్ ఫోటో సినిమాతో కథానాయికగా మంచి ఫాలోయింగ్ సొంతం చేసుకున్న తెలుగమ్మాయి చాందినీ చౌదరి. ఇటీవలే గామి సినిమాతో అలరిం చిన చాందిని ఇప్పుడు ఒకేసారి రెండు సినిమాలతో థియేటర్లలో సందడి చేయబోతుంది. చాందినీ చౌదరి, వశిష్ట సింహా, భరత్ రాజ్, అషురెడ్డి ప్రధాన పాత్రలు పోషించిన చిత్రం యేవమ్. ప్రకాశ్ దంతులూర దర్శకత్వం వహించిన ఈ మూవీ జూన్ 14న రిలీజ్ కానుంది. మహిళ సాధికారితను చాటి చెప్పే చిత్రిమిది. యేవమ్ సినిమాతో చాందిని నటించిన మరో సినిమా మ్యూజిక్ షాప్ మూర్తి. ఇందులో పుష్ప ఫేమ్ నటుడు అజయ్ ఘోష్ కీలకపాత్ర పోషించాడు. శివ పాలడుగు దర్శకత్వం వహించిన ఈ సినిమా జూన్ 14న రిలీజ్ కానుంది.




వీటితోపాటు.. కన్నడ స్టార్ యశ్ ప్రధాన పాత్రలో నటించిన చిత్రం రాజధాని. గతంలో కన్నడలో భారీ విజయాన్ని అందుకున్న ఈ సినిమాను ఇప్పుడు తెలుగులోకి రాజధాని రౌడీ పేరుతో జూన్ 14న రిలీజ్ చేస్తున్నారు. అలాగే యానియా భరద్వాజ్ ప్రధాన పాత్రలో నటించిన సినిమా ఇంద్రాణి. కబీర్ దుహాన్ సింగ్ ముఖ్య పాత్ర పోషించిన ఈ సినిమాను జూన్ 14న విడుదల చేయనున్నారు.

**ఓటీటీలో విడుదలయ్యే సినిమాలు**

**నెట్ ఫ్లిక్స్..**

గ్యాంగ్య ఆఫ్ గోదావరి.. జూన్ 14
మహరాజ్.. హిందీ.. జూన్ 14
బ్రిడ్జ్ టన్.. వెబ్ సిరీస్.. జూన్ 13
మిస్టరీస్ ఆఫ్ ది టెర్రకోట వారియర్స్.. హలీవుడ్.. జూన్ 12
అమెజాన్ ప్రైమ్..
ది బాయ్స్ 4.. వెబ్ సిరీస్.. జూన్ 13
జీ 5.
పరువు.. తెలుగు.. జూన్ 14
లవ్ కీ అరెంజ్ మ్యారేజ్..హిందీ.. జూన్ 14
డిస్నీ ప్లస్ హాట్ స్టార్..
ప్రొటెక్టింగ్ ప్యారడైజ్.. డాక్యుమెంటరీ.. జూన్ 10
నాట్ డెడ్ యెట్.. వెబ్ సిరీస్.. జూన్ 12
ఆహా.. పారిజాత పర్వం.. తెలుగు.. జూన్ 12
జియో సినిమా..
గాంత్.. హిందీ.. జూన్ 11
ఆపిల్ టీవీ ప్లాస్..
ప్రిజ్యూమ్డ్ ఇన్నో సెంట్.. వెబ్ సిరీస్.. జూన్ 12
బుక్ మై షో..
ది ఫాల్ గై.. హోలీవుడ్.. జూన్ 14


**ఓటీటీ లవర్స్‌కు బ్యాడ్ న్యూస్..**

కోవిడ్ ముందు వరకు ప్రతి వారం థియేటర్లలో సినిమాలు విడుదలయ్యేవి. కానీ ఆ తర్వాత ట్రెండ్ పూర్తిగా మారిపోయింది. ప్రతి వీక్.. అటు థియేటర్లలో.. ఇటు ఓటీటీల్లో అనేక చిత్రాలు రిలీజ్ అవుతున్నాయి. ఓటీటీల్లో ఎక్స్ ట్రాగా వెబ్ సిరీసులు కూడా విడుదల అవుతున్నాయి. అయితే ఎలాంటి సెన్సార్ రూల్స్ లేకపోవడంతో బోల్డ్ సబ్జెక్టుతో తెరకెక్కిన వివిధ చిత్రాలు కూడా నేరుగా పలు ఓటీటీల్లోకి వచ్చేస్తున్నాయి. అయితే ఓటీటీలకు పెరిగిన డిమాండ్ తో ఆయా నిర్వాహకులు.. తమ స్ట్రీమింగ్ యూజర్స్ ను క్రమంగా పెంచుకుంటున్నారు. వరుస చిత్రాలను కొనుగోలు చేస్తూ స్ట్రీమింగ్ చేస్తున్నారు. కొన్ని సినిమాలను ప్రత్యేకంగా తెరకెక్కించి మరీ రిలీజ్ చేస్తున్నారు. వాటితో పాటు అనేక వెబ్ సిరీసులను రూపొందిస్తున్నారు. ఫస్ట్ సీజన్ హిట్ అయితే సీక్వెల్ సీజన్లు కూడా తీసి స్ట్రీమింగ్ చేస్తున్నారు. అలా తమ యూజర్లను పెంచుకుంటున్నారు. ఇక ఓ సినిమా తెరకెక్కుతుండగానే.. ఆ మూవీ ఓటీటీ హక్కులను కొనుగోలు చేస్తున్నారు. వాటిని దక్కించుకునేందుకు మిగతా ఓటీటీలతో పోటీ పడుతున్నారు. పెద్ద మొత్తంలో డీల్స్ కుదుర్చుకుంటున్నారు. థియేటర్లలో రిలీజైన నాలుగు వారాల తర్వాత స్ట్రీమింగ్ చేస్తున్నారు. కొన్ని సినిమాల విషయంలో కాస్త ఆలస్యం కూడా చేస్తున్నారు. మూవీ థియేటర్ లో రిలీజైన తర్వాత తమ సోషల్ మీడియాలో పోస్టర్లతో బజ్ క్రియేట్ చేస్తున్నారు. అయితే కొన్ని సినిమాల విషయంలో మాత్రం ఓటీటీ నిర్వాహకులు.. థియేటర్లలో రిలీజైన తర్వాత హక్కులను దక్కించుకునేందుకు ప్రయత్నిస్తున్నారు. మూవీ రిజల్ట్ బట్టి డీల్ కుదుర్చుకునేందుకు చూస్తున్నారు. ఇప్పుడు అన్ని సినిమాల విషయంలో ఇదే పంథాను ఫాలో అవ్వాలని అమెజాన్ ప్రైమ్ వీడియో, నెట్ ఫ్లిక్స్ ఓటీటీలు నిర్ణయించుకున్నట్లు వార్తలు వస్తున్నాయి. బాక్సాఫీస్ వద్ద సినిమా పరిస్థితిని చూశాకే హక్కులను కొనుగోలు చేయాలని ఫిక్స్ అయ్యాయట. బాక్సాఫీస్ వద్ద ఏదైనా సినిమా నిరాశ పరిస్తే దాని హక్కులు కొనుగోలు చేయవని టాక్. ఇప్పుడు ఈ విషయంపై నెట్టింట జోరుగా చర్చ సాగుతోంది. రకరకాల అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. కొన్ని సినిమాలు థియేటర్లలో నిరాశపరిచినా.. ఓటీటీలో మంచి వ్యూస్ సంపాదించుకుంటున్నాయి. సినీ లవర్స్.. నెట్ ఫ్లిక్స్, అమెజాన్ ఓటీటీల్లో అన్ని సినిమాలు కూడా చూసేందుకు మొగ్గు చూపుతుంటారు. మేకర్స్ కూడా దీని వల్ల లాస్ ఉంటుంది. మరి ఆ రెండు ఓటీటీలు.. సంచలన నిర్ణయం తీసుకోవడానికి కారణమేంటనేది తెలియాల్సి ఉంది.



# గుండమ్మ కథ




సెప్టెంబర్ 14, 2016 వ్యాఖ్యానించండి

విజయా వారి నుండి వచ్చే అన్ని సినిమాల్లాగే వచ్చిన మరో ఆణి ముత్యం గుండమ్మ కథ. ఇది వారి చివరి విజయవంతమైన నలుపు తెలుపుల చిత్రం. ఆకాలంలో ఇది అగ్రశ్రేణి నటులతో నిర్మించిన మల్టీ స్టారర్ అయినా దీనికి "గుండమ్మ కథ" అని సూర్యకాంతం పాత్ర పేరుమీద సినిమా పేరు పెట్టడమే గొప్ప వైవిధ్యం.

**సాంకేతిక విభాగం**

| | |
|---|---|
| దర్శకత్వం | కమలాకర కామేశ్వరరావు |
| నిర్మాణం | బి.నాగిరెడ్డి , చక్రపాణి |
| రచన | పింగళి నాగేంద్రరావు |
| కథ | చక్రపాణి |
| సంగీతం | ఘంటసాల |
| గీతరచన | పింగళి నాగేంద్రరావు |
| సంభాషణలు | డి.వి.నరసరాజు |
| ఛాయాగ్రహణం | మార్కస్ బార్ట్లీ |
| నిర్మాణ సంస్థ | విజయా ప్రొడక్షన్స్ |
| విడుదల తేదీ | 7 జూన్ 1962 |

తారాగణం నందమూరి తారక రామారావు, అక్కినేని నాగేశ్వరరావు, సావిత్రి, జమున, ఎస్.వి.రంగారావు, సూర్యకాంతం, ఛాయాదేవి, రమణారెడ్డి, హేమ లత, హరనాథ్, ఎల్ విజయలక్ష్మి ,ముక్కామల, ఋష్యేంద్రమణి, రాజనాల.

**కథలోకెళితే**

గుండమ్మ (సూర్యకాంతం) భర్త చనిపోయిన ఇల్లాలు, ఆమెకు గయ్యాళిగా ఊళ్ళో పేరుంటుంది. ఆమె స్వంత కూతురు సరోజ(జమున), సవతి కూతురు జమున(సావిత్రి). సవతి కూతురును ఒక రకంగా స్వంత కూతురు సరోజను ఒక రకంగా చూస్తుంది. జమునకు ఇంటిలో చాకిరీ మొత్తం చెప్తుంది. పనిపాటలు లేని సరోజ మాత్రం పెంకిగా తయారవుతుంది. సరో జకు గుండమ్మ పెళ్ళిచేయాలని భావించినప్పుడల్లా ఆమె తమ్ముడు గంటయ్య(రమణారెడ్డి) ఆమె గయ్యాళి అనీ, ఆమె కూతురు బద్ధకస్తురాలనీ చెప్పి, చూపించి పెళ్ళి చెడగొడతూంటాడు. ఆమెను ఎలాగైనా హత్యచేసి జైల్లో ఉన్న తన కొడుకు (రాజనాల)కి విడుదలయ్యాకా ఇచ్చి చేయాలని అనుకుంటాడు. పెళ్ళిళ్ళ పేరయ్య ద్వారా ఒక జమీందారు రామభద్రయ్య (ఎస్.వి. రంగారావు) ఇద్దరు కొడుకులకు గుండమ్మ గుండమ్మ కూతురు సంబంధం వస్తుంది. రామ భద్రయ్య ఆ ఊరు, తండ్రి పేరు వినగానే ఆయన చనిపోయిన తన స్నేహితుడేనని చెప్పి పెళ్ళి సం బంధం కుదుర్చుకోవడానికి వచ్చి అ యింటి పరిస్థితి అర్ధం చేసుకొంటాడు.

పెద్దకుమార్తె అన్ని విధాలా మంచి గృహిణి అయ్యేదే అయినా ఆమెకు మంచి సంబంధం చేయడం గుండమ్మకు ఇష్టం లేదు, ఏదోక అనాథ, పనివాడు లాంటి బాపతు వ్యక్తికి ఇచ్చిచేసి ఇద్దరినీ ఇంట్లో శాశ్వతంగా పనివాళ్ళను చేసుకోవాలని ఆలోచన. ఇక రెండవ కూతురు పెంకెతనం, బద్ధకం ఉన్నా అవన్నీ తల్లి పెంపకం లోపం వల్ల వచ్చినవేనని పిల్ల మాత్రం మంచిదేనని రామభ ద్రయ్య నమ్మకం. కానీ ఆమెను కూడా ఎవరైనా ఇల్లరికం వచ్చేవారికి ఇచ్చి చేయాలని ఆశిస్తూంటుంది గుండమ్మ. ఇలా ఇద్దరూ తన కొడుకులకు సరిపోయే పెళ్ళికూతుళ్ళే అయినా గుండమ్మ, ఆమె దగ్గర చేరిన గంటయ్య ఈ పెళ్ళిళ్ళు పడని వ్వరన్న ఆలోచనతో తన కొడుకులు ఆంజనేయ ప్రసాద్ (ఎన్.టి.రామారావు), రాజా (అక్కినేని నాగేశ్వరరావు)లను పిలిచి పరిస్థితులు వివరిస్తాడు.

వారి పథకం ప్రకారం పెద్దకొడుకు ఆంజనేయప్రసాద్ అంజిగా గంటయ్య ద్వారా గుండమ్మ ఇంట్లో పనివాడిగా చేరతాడు. పొగరున్నా మాంచి పనిమంతుడుగా గుండమ్మను ఆకట్టుకుంటాడు, గంటయ్యని దెబ్బకుదెబ్బ మాటకు మాటతో అదుపుచేస్తూంటాడు. మరోవైపు గుండమ్మ సవతి కూతురు లక్ష్మిని సాటి పనివాడిగా, మంచి మనసున్నవాడిగా ఆకర్షిస్తాడు. గుండమ్మకు ఓ కూతురుతో పాటుగా కొడుకు(హరనాథ్) కూడా ఉంటాడు. అతనూ, ఓ అమ్మాయి (ఎల్. విజయలక్ష్మి)తో ప్రేమించుకుంటూంటారు. ఆమెకు అన్నయ్యగా రామభద్రయ్య రెండో కొడుకు రాజా ప్రవేశించి, గుండమ్మ స్వంతకుమార్తె సరోజను ఆకట్టుకుంటాడు.

సరోజ మంకుపట్టు పట్టడంతో రాజా వివరాలు తెలుసుకుని అతను ఆస్తిప రుడేనని అంజి చెప్పగా గుండమ్మ పెళ్ళికి అంగీకరిస్తుంది. కానీ ఆమెకన్నా పెద్దదైన గుండమ్మ లక్ష్మి పెళ్ళి సంగతి ఏం చేయాలన్న ఆలోచన వస్తుంది. అదే సమయానికి అంజి తనకు పెళ్ళిచేయకపోతే పనిచేయనని మొండికేస్తాడు. గుండమ్మ లక్ష్మి పెళ్ళి విషయంలో సతమతం కావడం అదనుగా తీసుకుని, "నీకు ఇప్పుడు రెండు సమస్యలు, ఒకటి నా పెళ్ళి, మరోటి బుల్లెమ్మ పెళ్ళి. నాకో పెళ్ళికూతుర్ని తెచ్చి, బుల్లెమ్మకో పెళ్ళికొడుకుని తెచ్చి-తంటాలు ఏం పడతావు కానీ మా ఇద్దరికీ పెళ్ళి చేసెయ్" అని సలహాఇవ్వడంతో పనిచేస్తూండే అనాథ అన్న తనకు కావాల్సిన లక్షణాలు అంజిలో దొరకడంతో అంజికి తన సవతి కూతురిని ఇచ్చి పెళ్ళిచేసేస్తుంది. అలానే తన స్వంత కూతురిని రాజాకు ఇచ్చి చేస్తుంది.

కానీ రాజా దుర్వ్యసనాలకు బానిస అని, దొంగతనాలు చేస్తూంటాడని, అతను చెప్పినట్టు ఆస్తిపరుడూ కాదని కొత్త నాటకం మొదలుపెడతారు. దాంతో గుండమ్మ ఈ వేదన భరించలేకపోతుంది. ఇంతలో రాజా తప్పతాగి అల్లరి చేస్తూంటే అదుపుచేయబోగా సరోజ, గుండమ్మ తిట్టారని కోపగించినట్టు వంక పెట్టి అంజి భార్యను తీసుకుని వెళ్ళిపోతాడు. రాజా కూడా అలిగినట్టు నటించి తన భార్య సరోజను తీసుకుని ఇంటి నుంచి వెళ్ళిపోతాడు. అంజి సమస్య తీరిపోవడంతో నేరుగా తన బంగ్లాకే తీసుకుపోయి తానెవరో చెప్పేస్తాడు. కానీ భార్య బద్ధకస్తురాలు కావడంతో ఆమెని సరిజేసుకునేందుకు రాజా మాత్రం తమ తోటలోనే ఓ పనివాడిగా తోటలోని ఇంట్లో ఉంటాడు.

ఆమెకు కాయకష్టం చేసుకుని జీవించడంలోని తృప్తి, తన చేత్తో వండిపెట్టడంలోని ఆనందం అనుభవంలోకి తీసుకువస్తాడు. వెన్నెల్లో భర్తతో కలసి తోటలో కష్టపడి అలసిపోవడాన్ని కూడా ఆమె ఇష్టపడడం ప్రారంభిస్తుంది. ఆమెకు ఆర్థిక కష్టాలను, వాటిని కూడా సర్దుకుని ఉన్నంతలో తృప్తిగా జీవించడాన్ని కూడా అలవాటు చేస్తూంటాడు.

మరోవైపు గుండమ్మ కొడుకు తాను ఇష్టపడ్డ అమ్మాయిని గుండమ్మ ఇష్టానికి విలువనివ్వకుండా ప్రేమించి పెళ్ళిచేసుకుంటాడు. గుండమ్మ కోడలి కుటుంబ సభ్యులు అంతటి గయ్యాళికి కోడలుగా వెళ్తోంది ఎలా నెట్టుకువస్తుందోనని బాధపడుతుంటే వారి దూరపుబంధువు, కొత్త పెళ్ళికూతురికి అత్త వరస అయ్యే దుర్గమ్మ (ఛాయాదేవి) తాను వెళ్ళి గుండమ్మ అంతు తేలుస్తానంటుంది. దుర్గమ్మ వచ్చి గుండమ్మ ఇల్లు దోచేస్తూ, గుండమ్మ మీదే దొంగతనం నేరం వేసి ఆమె కొడుకు, కోడలు ముందు దొంగని చేస్తుంది. గంటయ్య కొడుకు జైలు నుంచి విడుదలై వచ్చి దుర్గమ్మ దొంగసొమ్ములో వాటా కోసం, గుండమ్మపైన ఆమె ఇంట్లోనే రౌడీయిజం చేస్తాడు. ఇంతలో లక్ష్మి భర్త అంజితో వచ్చి, తాము నిజానికి శ్రీమంతులమని చెప్పడంతో గుండమ్మ సంతోషిస్తుంది. ఇప్పుడు స్వంత ఇంట్లోనే అనాథలా బ్రతుకుతున్నాని చెప్పగా అంజి ఆమె సమస్య తీరుస్తానంటాడు. అతని భార్య దుర్గమ్మతో తలపడి ఆమె నుంచి గుండమ్మ నగలు, డబ్బు లాక్కుని గుండమ్మకే ఇస్తుంది. ఇంతలో ఆమెకు మద్దతుగా ఉన్న రౌడీ రాగా అంజి అతనితో ఫైట్ చేసి ఓడిస్తాడు. మొత్తానికి వారిద్దరూ గుండమ్మ ఇంట్లో సమస్యగా తయారైన గంటయ్య కొడుకుని, దుర్గమ్మనీ తరిమేస్తారు.

మరోవైపు కష్టం విలువ తెలిసిన మనిషిగా, అభిమానవతిగా తయారైన సరోజను ఆమె భర్త గారెలు వండిపెట్టమని కోరి, అందుకు అవసరమైనంత జీతాన్ని యజమాని నుంచి తీసుకునేందుకు పంపుతాడు. యజమానిగా తనను ఒకసారి తన కొడుక్కి చూసుకోవడానికి వచ్చిన రామభద్రయ్యే ఉండడంతో ఇబ్బందిపడుతుంది, అతను డబ్బు ఇవ్వక తనను తన భర్తను అవమానిస్తుంటే తక్షణం అక్కడ ఉండనని బయలుదేరుతుంది. ఇంతలో తన అక్క, ఆమె భర్త అంజి అక్కడ కారులో కనిపించి జరిగినదంతా చెప్తారు.మళ యజమాని రామభద్రయ్యే తమ మావయ్య అని తెలుస్తుంది. గుండమ్మ కూడా వారింటికి రావడం, అందరిలో ఇల్లరికానికి విరుగుడుగా అల్లుడరికాన్ని తీసుకువస్తానని అంజి చమత్కరించడంతో కథ ముగుస్తుంది.



**సినిమా విశేషాలు**

జానపద బ్రహ్మగా పేరొందిన విఠలాచార్య కన్నడంలో మనె తుంబిద హెణ్ణు పేరిట కుటుంబ కథాచిత్రాన్ని తెరకెక్కించారు. చిత్ర నిర్మాణానికి విఠలాచార్య నిర్మాత, వాహినీ స్టూడియోస్ అధినేత బి.నాగిరెడ్డి సహకారం పొందారు. ఆ కృతజ్ఞతతో నాగిరెడ్డి అడగగానే సినిమా హక్కుల్ని విఠలాచార్య ఆయనకి ఇచ్చేశారు. మనె తుంబిద హెణ్ణు సినిమాలో గుండమ్మ అనే గయ్యాళికి, నోరుమెదపలేని భర్త ఉంటాడు.

**ఈ వారం సూర్యచిత్ర కథానాయిక**

# అదా'కు అరుదైన వ్యాధి

**హెల్త్ ఇష్యూస్ సెల్రబ్రిటీలకు ఉండవా? ఎప్పుడూ మేకప్ ముసుగుల్లో కనిపించే వారికి లోలోపల అంతా హ్యాపీగానే ఉంటుందా? పైకి చిందించే నవ్వులు లోపల కూడా ఉంటాయా? వాళ్ల జీవితం వాళ్లంత అందంగానే ఉంటుందా? ఇలాంటి ప్రశ్నలు ఎన్నెన్నో ఉంటాయి చాలా మంది మనసుల్లో. కొందరు చెప్పుకుంటారు. మరికొందరు చెప్పుకోలేరు అనే మాట ఒకటి ఉంటుంది కదా... నిన్న మొన్నటిదాకా చెప్పుకోని సెల్రబ్రిటీలు ఇప్పుడు మెల్లిగా నోరు విప్పుతున్నారు. ఇబ్బందులను చెప్పేస్తున్నారు.**

ఒక సినిమాకు బరువు పెరగాలి. మరో సినిమాకు బరువు తగ్గాలి అనే కాన్సెప్ట్ అంత తేలిక కాదని అంటున్నారు నటి అదా శర్మ. సినిమానే ప్రాణంగా అనుకున్నప్పుడు ఇలాంటి రిస్కులు చేయడానికి తామెప్పుడూ వెనకాడమని అన్నారు. తన లైఫ్‌లో రీసెంట్ టైమ్స్ లో చేసిన ఇలాంటి ప్రయోగాల వల్ల హెల్త్ ఇష్యూస్ వచ్చాయని అంటున్నారు ఈ బ్యూటీ. ఒక సినిమాకు బరువు పెరగాలి. మరో సినిమాకు బరువు తగ్గాలి అనే కాన్సెప్ట్ అంత తేలిక కాదని అంటున్నారు నటి అదా శర్మ. సినిమానే ప్రాణంగా అనుకున్నప్పుడు ఇలాంటి రిస్కులు చేయడానికి తామెప్పుడూ వెనకాడమని అన్నారు. తన లైఫ్‌లో రీసెంట్ టైమ్స్ లో చేసిన ఇలాంటి ప్రయోగాల వల్ల హెల్త్ ఇష్యూస్ వచ్చాయని అంటున్నారు ఈ బ్యూటీ.

బరువు పెరగాలన్న తాపత్రయం, తగ్గాలన్న ఆందోళనతో ఒత్తిడికి గురయిన సందర్భాలు చాలా ఉన్నాయని అంటున్నారు అదా శర్మ. దీని వల్ల తనకు హార్మోనల్ ఇంబాలెన్స్ అయిందని చెప్పారు. ఒక్కసారి హార్మోన్స్ ఇంబాలెన్స్ అయితే రకరకాల ఇబ్బందులు మొదలవుతాయని చెప్పారు.

బరువు పెరగాలన్న తాపత్రయం, తగ్గాలన్న ఆందోళనతో ఒత్తిడికి గురయిన సందర్భాలు చాలా ఉన్నాయని అంటున్నారు అదా శర్మ. దీని వల్ల తనకు హార్మోనల్ ఇంబా లెన్స్ అయిందని చెప్పారు. ఒక్కసారి హార్మోన్స్ ఇంబాలెన్స్ అయితే రకరకాల ఇబ్బందులు మొదలవుతాయని చెప్పారు.

ఇటీవల ఎండోమెట్రియోసిస్ అనే వ్యాధి సోకిందట అదా శర్మకి. దీని వల్ల దాదాపు 48 రోజుల పాటు నాన్‌స్టాప్ పీరియడ్స్ తో బాధపడ్డారట. అయినా విశ్రాంతి తీసుకునే పరిసతి లేదట. ఆల్రెడీ కాల్షీట్లు ఇవ్వడం వల్ల నిర్విరామంగా పనిచేయాల్సి వచ్చిందని అన్నారు అదా శర్మ. ఇటీవల ఎండోమెట్రియోసిస్ అనే వ్యాధి సోకిందట అదా శర్మకి. దీని వల్ల దాదాపు 48 రోజుల పాటు నాన్‌స్టాప్ పీరియడ్స్ తో బాధపడ్డారట. అయినా విశ్రాంతి తీసుకునే పరిసతి లేదట. ఆల్రెడీ కాల్షీట్లు ఇవ్వడం వల్ల నిర్విరామంగా పనిచేయాల్సి వచ్చిందని అన్నారు అదా శర్మ.

ఎంత హైజీనిక్‌గా ఉన్నా, మానసికంగా ప్రశాంతంగానూ ఉండగలగడం చాలా ముఖ్యమని చెబుతున్నారు. రీసెంట్ టైమ్స్ లో సాయిపల్లవి, శ్రుతిహాసన్ కూడా పీరియడ్స్ ఇబ్బందుల గురించి మనసులోని మాటలను జనాలతో పంచుకున్నారు. లేటెస్ట్ గా అదా చెప్పిన మాటలు వింటుంటే... అయ్యో... వీళ్లు ఇంతింత కష్టపడతారా అనిపిస్తోందని అంటున్నారు నెటిజన్లు.






# తాత 3 సార్లు ఎమ్మెల్యే..

బాలీవుడ్ క్వీన్ కంగనా రనౌత్ ఇటీవల జరిగిన ఎన్నికల్లో బీజేపీ తరుపు ఎంపీగా గెలిచిన సంగతి తెలిసిందే. ప్రత్యక్ష ఎన్నికల్లో బరిలో మొట్ట మొదటి సారే జయకేతనం ఎగరేసి సత్తా చాటింది. దీంతో కంగనకి సినిమా ల్లోనూ తిరుగులేదు..రాజకీయాల్లోనూ ఎదురు లేదంటూ దూసుకొచ్చింది. ఇప్పుడు మండి నియోజక వర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపించాల్సిన బరువైన బాధ్యత ఆమె పై ఉంది. పార్టీ నమ్మి టికెట్ ఇచ్చింది. ప్రజలు సైతం అంతే నమ్మకంతో ఆమెని గెలిపించి గొప్ప పదవిని, గౌరవాన్ని కట్టబెట్టారు. ఎలాంటి రాజకీయం వారసత్వం లేకుండానే కంగన ఎన్నికల్లో సత్తా చాటిందని అంతా అనుకుంటోన్న తరుణం ఇది. కేవలం నటిగా దేశ వ్యాప్తంగా గుర్తింపు తెచ్చుకుని...డబ్బు సంపాదించిన తర్వాత రాజకీయాల్లోకి వెళ్లి నిలబడిందని అంతా భావిస్తున్నారు. కానీ కంగనకి రాజకీయ వారసత్వం ఉందన్న సంగతి ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. బిల్డర్ ఈ విషయాన్ని స్వయంగా ఆమె రివీల్ చేసింది. రాజకీయాల నుంచి పిలుపు రావడం కొత్త కాదు. నా తొలి సినిమా రిలీజ్ అనంతరమే పార్టీల నుంచి పిలుపు వచ్చింది. అందుకు కారణం లేకపో లేదు. మా తాత వరుసగా మూడు సార్లు ఎమ్మెల్యేగా గెలిచాడు. ఆ సక్సస్ చూసే పార్టీలో ఆహ్వానించాయి. నా తల్లి... సోదరిని కూడా వివిధ పార్టీలు అప్రోచ్ అయ్యాయి. నాకు ఆసక్తి లేకపోతే ఇంతవరకూ వచ్చేదాన్ని కాదు. సినిమాల్లో నటిగా, దర్శకురాలిగా, నిర్మాతగా ఎంతో కష్టపడి ఎదిగాను. ఇండస్ట్రీలో ఎన్నో రకాలగా శ్రమించాను. రాజకీయ జీవితంలో కూడా అలాగే కొనసాగుతాను. జనంలోకి వెళ్లాలనిపిం చినప్పుడు ఏమాత్రం ఆలోచించను. దూసుకుపోవడానికి ఎప్పుడూ సిద్దంగానే ఉంటాను. సవాళ్లు నాకు కొత్త కాదు. కానీ రాజకీయాలకంటే సినిమాలు ఈజీ అని తెలిపింది.





# 2025 సంక్రాంతి సినిమాల పరిస్థితేంటి?

టాలీవుడ్ సినీ ఇండస్ట్రీకి సంక్రాంతియే బిగ్గెస్ట్ సీజన్. అప్పుడే తమ సినిమాలు రిలీజ్ చేయాలని మేకర్స్ భావిస్తుంటారు. హీరోలు కూడా అప్పుడే థియేటర్ లో సందడి చేయాలని అనుకుంటారు. ఎందుకంటే ఆ సీజన్ లో నాలుగైదు సినిమాలు రిలీజ్ అయినా.. మంచి వసూళ్లు వస్తాయి. కొన్ని సార్లు ఎవరూ ఊహించని రీతిలో హిట్ అవుతాయి. ఈ ఏడాది సంక్రాంతికి నాలుగు సినిమాలు ప్రేక్షకుల ముందుకు వచ్చాయి. మహేష్ బాబు గుంటూరు కారం, తేజ సజ్జా హనుమాన్, వెంకటేష్ సైంధవ్, నాగార్జున నా సామిరంగా చిత్రాలు విడుదలయ్యాయి. యంగ్ అండ్ టాలెంటెడ్ డైరెక్టర్ ప్రశాంత్ వర్మ తెరకెక్కించిన హనుమాన్ పాన్ ఇండియా లెవెల్ లో హిట్ అయ్యి విన్నర్ గా నిలిచింది. గుంటూరు కారం, నా సామిరంగా మంచి వసూళ్లు సాధించాయి. అయితే థియేటర్ల విషయంలో మాత్రం చాలా ఇబ్బంది నెలకొంది. అందుకే రవితేజ ఈగల్ మూవీ వెనక్కి తప్పుకోవాల్సి కూడా వచ్చింది. దీంతో 2025 సంక్రాంతికి ఇప్పటి నుంచే కర్చీఫులు వేసేస్తున్నారు హీరోలు, మేకర్స్. అందరి కన్నా ముందు మెగాస్టార్ చిరంజీవి.. వచ్చే ఏడాది సంక్రాంతికి విశ్వంభర మూవీతో ప్రేక్షకుల ముందుకు వస్తున్నట్లు అనౌన్స్ చేశారు.




ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. సోషియో ఫాంటసీ జోనర్ లో యూవీ క్రియేషన్స్ బ్యానర్ పై బింబిసార ఫేమ్ దర్శకుడు వశిష్ఠ తెరకెక్కిస్తున్నారు. జనవరి 10వ తేదీన రిలీజ్ కానుంది ఈ చిత్రం. కొన్ని నెలల క్రితం.. స్టార్ ప్రొడ్యూసర్ దిల్ రాజు శతమానం భవతి నెక్స్ట్ పేజీ అని పోస్టర్ రిలీజ్ చేసి వచ్చే సంక్రాంతికి కలుద్దామని ప్రకటించారు. దీంతో శతమానం భవతి సీక్వెల్ వచ్చే పండక్కి రానున్నట్లు టాక్ వచ్చింది. కానీ షూటింగ్ ఇప్పటి వరకు మొదలు కాలేదు. అయితే అదే బ్యానర్‌లో తెరకెక్కనున్న అనిల్ రావిపూడి, వెంకీ సినిమాను సంక్రాంతికి దిల్ రాజు తీసుకురానున్నట్లు తెలుస్తోంది. మొత్తానికి దిల్ అన్న బ్యానర్ నుంచి ఓ సినిమా పక్కా.

అల్ట్రా స్టైలిష్ మోడ్ లో గోపీచంద్ రవితేజ ల్యాండ్ మార్క్ 75వ మూవీ కూడా సంక్రాంతికి రిలీజ్ చేస్తున్నట్లు ఉగాది ప్రకటించారు మేకర్స్. రవితేజ, శ్రీ లీల హీరోహీరోయిన్లుగా రానున్న ఈ సినిమా షూటింగ్ కూడా ప్రారంభమైంది. మరో ఆరు నెలలు ఉంది కాబట్టి.. ఈ మూవీ సంక్రాంతికి రిలీజ్ అవ్వడం పక్కాగా తెలుస్తోంది. తేజ మిరాయ్ మూవీ కూడా పెద్ద పండక్కి రానుందని మేకర్స్ ప్రకటించారు. వీటితోపాటు హనుమాన్ సీక్వెల్, అఖండ సీక్వెల్, బంగార్రాజు సీక్వెల్ కూడా అప్పుడే రానున్నాయని గుసగుసలు వినిపిస్తున్నాయి. గేమ్ ఛేంజర్ 2024లో కుదరకపోతే సంక్రాంతికి రిలీజ్ అవుతుందని వినికిడి. కానీ వీటికి సంబంధించి ఎలాంటి అప్డేట్ రాలేదు. కాబట్టి ఇప్పటి వరకు మిరాయ్ సహా మొత్తం నాలుగు చిత్రాలు సంక్రాంతికి ఖరారు అయ్యాయన్న మాట. మరి చివరగా ఎన్ని రిలీజ్ అవుతాయో? ఎన్ని తప్పుకుంటాయో వేచి చూడాలి.

# యువహీరో.. ఇంటికొచ్చి దిష్టి తీసిన ప్రియురాలు

అతడు వందల కోట్ల ఆస్తులు ఉన్న పెద్ద స్టార్ హీరో కుమారుడు. ఆమె ప్రముఖ నటి కుమార్తె. ఆ ఇద్దరూ చెట్టాపట్టాల్ అంటూ షికార్ చేయడం ఇటీవల మీడియాలో చర్చగా మారింది. ఆ ఇద్దరూ డేటింగ్ లో ఉన్నారంటూ ఆధారాలను బయటపెడుతున్నారు నెటిజనులు. ఈ అందమైన జంట ఓసారి గోవా బీచ్ లో చిల్ అవుతూ కనిపించారు. ఇప్పుడు నేరుగా అతడి ఇంటికే వచ్చిన ఆమె పార్టీలో చేరింది. అతడు కొన్న కొత్త కార్ లో షికార్ వెళ్లేందుకు, పార్టీని సెలబ్రేట్ చేసుకునేందుకు అతడి ఇంటికి వచ్చినప్పుడు ప్రియురాలు కెమెరాల కంటికి చిక్కింది. ప్రస్తుతం ఈ వీడియో అంతర్జాలంలో వైరల్ గా మారుతోంది. ఈ ఎపిసోడ్ లో నటవారసుడు మరెవరో కాదు. ఇబ్రహీం అలీఖాన్.. బాలీవుడ్ అగ్ర కథానాయకుడు సైఫ్ అలీఖాన్ కుమారుడు. ఆమె ప్రముఖ నటి శ్వేతా తివారీ వారసురాలు పాలక్ తివారీ. పాలకోవా లాంటి బ్యూటీతో వందల కోట్ల ఆస్తులు ఉన్న నటవారసుడి ప్రేమాయణం ఇప్పుడు సర్వత్రా గుసగుసలకు తావిస్తోంది. పూర్తి వివరాల్లోకి వెళితే... యువ జంట ఇబ్రహీం అలీఖాన్ - పాలక్ తివారీ ఒకరినొకరు ప్రేమించుకుంటున్నట్లు ముంబై మీడియా కథనాలు వండి వారుస్తోంది. ఈ జంట సోమవారం రాత్రి సైఫ్ ఖాన్ నివాసంలో పార్టీ చేసుకున్నారు. ఇబ్రహీం సోమవారం నాడు ఒక సరికొత్త లగ్జరీ కారును కొనుగోలు చేసాడు. అందువల్ల అతడి ముంబై నివాసానికి వెళ్లి కొత్త కారును గ్యారేజీలోకి స్వాగతించిన మొదటి వ్యక్తుల్లో తన స్నేహితురాలు పాలక్ ఉంది. ఇప్పుడు ఇంటర్నెట్‌లో హల్‌చల్ చేస్తున్న వీడియోలో ఇబ్రహీం తన కొత్త బిఎమ్‌డబుల్‌యు ఎక్స్5 కారును ఇంటికి తీసుకు వస్తూ కనిపించాడు. దీని ధర ముంబైలో రూ. 1.13 కోట్లు. అల్ట్రా స్టైలిష్ మోడ్ లో గోపీచంద్ 23 ఏళ్ల ఇబ్రహీం త్వరలో హీరోగా బాలీవుడ్ లో అడుగుపెడుతున్నాడు. ఇంకా హీరో అవ్వక ముందే తన మొదటి కారును కొనుగోలు చేసినందుకు బాలీవుడ్ స్టిల్ ఫోటోగ్రాఫర్లు అతనిని అభినందించారు. ఈ కార్ కొనుగోలు కోసం ఇబ్రహీం తన వ్యక్తిగత సంపాదనను వెచ్చించాడు. అందుకే పాలక్ అతడితో వ్యక్తిగతంగా సాధించిన విజయాన్ని సెలబ్రేట్ చేసేందుకు ఇంటికి వచ్చింది. ఆ ఇద్దరూ ఈ సెలబ్రేషన్ సమయంలో ఎంతో ఉల్లాసంగా ఉత్సాహంగా కనిపించారని చెబుతున్నారు. ఇబ్రహీం - పాలక్ డేటింగ్ గురించి కొన్ని సంవత్సరాలుగా వార్తలు వస్తున్నాయి. 2022 జనవరిలో ఓరోజు విందు ముగించి ఇద్దరూ రెస్టారెంట్ నుండి బయటికి వచ్చినప్పుడు పాలక్ స్టిల్ ఫోటోగ్రాఫర్లకు చిక్కకుండా తన ముఖాన్ని దాచుకోవడం కనిపించింది. అప్పటి నుంచి ఆ ఇద్దరిపైనా రకరకాల గాసిప్స్ షికార్ చేస్తున్నాయి. వారిద్దరూ తాము కేవలం మంచి స్నేహితులం మాత్రమేనని చెబుతున్నారు. వారు తరచుగా కలిసి పార్టీలకు హాజరవుతూ విహారయాత్రలకు కూడా కలిసి వెళుతున్నారు. ఆ ఇద్దరి మధ్యా జరుగుతున్నది ఏమిటో వారే అధికారికంగా కన్ఫామ్ చేయాల్సి ఉంటుంది. పాలక్ 2023లో సల్మాన్ ఖాన్ నటించిన %-%కిసీ కా భాయ్ కిసీ కి జాన్%-%తో బాలీవుడ్‌లోకి అడుగుపెట్టింది. అంతకుముందు ఈ బ్యూటీ బిజిలీ బిజ్లీ అనే మ్యూజిక్ వీడియోతో పేరు తెచ్చుకుంది. ఆ తర్వాత సంజయ్ దత్- మౌని రాయ్‌లతో కలిసి %-%ది వర్జిన్ ట్రీ%-%లో కనిపించనుంది. ఇబ్రహీం అలీ ఖాన్ ముంబైలో న్యూ ఇయర్ పార్టీ తర్వాత గాళ్ ఫ్రెండ్ పాలక్ తివారీతో తిరిగి వస్తూ విమానాశ్రయంలో కెమెరాలకు చిక్కినప్పుడు అతడు తన ముఖం దాచుకున్నాడు. ఇబ్రహీం విషయానికొస్తే.. సైఫ్ అలీ ఖాన్ - అమృతా సింగ్ జంట కుమారుడు. అతడు %-%సర్జమీన్%-% అనే చిత్రంతో త్వరలో బాలీవుడ్‌లోకి అడుగుపెట్టనున్నాడు. ఇందులో కాజోల్ ప్రధాన పాత్రధారి. ఈ ప్రాజెక్టుకు సంబంధించిన వివరాలను గోప్యంగా ఉంచారు.



సూర్య చిత్ర
శుక్రవారం 14 జూన్ 2024

# ఆర్జీవీ ఆఫర్?
# కొత్త వారికి వర్మ చాన్స్?

**సినీ పరిశ్రమలోకి అడుగుపెట్టాలని ఎంతో మంది కల. సినీ రంగుల ప్రపంచంలో నటీనటులుగా, దర్శకులుగా, మ్యూజిక్ డైరెక్టర్లుగా తమకంటూ ఓ గుర్తింపు తెచ్చుకోవాలని కలలు కంటారు. ఎన్నో కష్టాలు, అవమానాలు, అడ్డంకులు ఎదుర్కొని తమ గమ్యాన్ని చేరాలనుకుంటారు. కానీ అందరికీ సాధ్యమైన పని కాదు. అలాంటి వారికి ఇప్పుడు సంచలన దర్శకుడు రామ్ గోపాల్ వర్మ బంపర్ ఆఫర్ ఇచ్చాడు. ఆర్జీవీ డెన్ నుంచి కొద్ది రోజుల క్రితం ఓ ప్రకటన విడుదలైన సంగతి తెలిసిందే. ఇండస్ట్రీలో అడుగుపెట్టాలనుకునేవారి కోసమే ఆ ప్రకటన. డైరెక్టర్స్, రైటర్స్, మ్యూజిక్ కంపోజర్స్ కావాలంటూ తన ట్వీట్ ద్వారా అసలు విషయం చెప్పిన సంగతి తెలిసిందే. అయితే ఆర్జీవీ ప్రకటనకు భారీ రెస్పాన్స్ వచ్చిందని వెల్లడించారు.**

ప్రస్తుతం ఫిల్మ్ ఇన్స్టిట్యూట్ లు అన్నీ ఔట్ డేటెడ్ గా మారాయని అన్నారు వర్మ. డైరెక్టర్, రైటర్, మ్యూజిక్ కంపోజర్ ఇలా ఎందులో ఆసక్తి ఉన్నా సరే తమ డెన్ ఆహ్వానం పలుకుతుందన్నారు. అందుకు కావాల్సిన ప్రశ్నలకు తన వెబ్ సైట్ లో ఉంచాడు. ఇప్పటివరకు కొంతమంది సెలెక్ట్ అయినట్లు తెలుస్తోంది. ఇప్పటివరకు 319 మంది డైరెక్టర్స్, 50 మంది మ్యూజిక్ కంపోజర్స్ తమ వెబ్ ద్వారా నమోదు చేసుకున్నారని తెలిపారు.అయితే వీరిలో ఒక్కో విభాగం నుంచి 10 మందిని సెలక్ట్ చేయనున్నట్లు తెలిపారు.
వీరికి సంబంధించిన లిస్ట్ ను జూన్ 9న రిలీజ్ చేస్తామని అన్నారు.



## నటీనటులకు కూడా..!

డైరెక్టర్స్, మ్యూజిక్ డైరెక్టర్స్ మాత్రమే కాదు.. నటీనటులకు కూడా ఛాన్స్ ఉందన్నారు. ఇందుకు వారి ఫోటోస్ మాత్రమే పంపమని చెబుతూ పొరపాటు చేశామని అన్నారు. వెయ్యికి పైగా దరఖాస్తులు వచ్చాయని.. ఫోటోలుక్స్ వల్ల సెలక్ట్ చేయడం కాస్త కష్టంగా మారిందని అన్నారు. కాబట్టి డైలాగ్ ఆడిషన్ కోసం మరోసారి దరఖాస్తు చేసుకోవాలని అన్నారు. డైలాగ్ వీడియో రూపంలో క్రియేట్ చేసి జూన్ 20లోపు అప్లోడ్ చేయాలని అన్నారు. అలాగే కెమెరామెన్స్ గా రాణించాలనుకునేవారు కూడా జూన్ 20 లోపు అప్లై చేసుకోవాలని అన్నారు. గతంలో ఇచ్చిన నిబంధనలను మార్పులు చేసి మరోసారి 20 లోపు దరఖాస్తు చేసుకోవాలని అన్నారు.

## ఎలా తీర్చిదిద్దుతారు..?

ఆర్జీవీ.. సంచలనాల దర్శకుడు. అయితే, ఇటీవల కొంత వాడీవేడీ తగ్గినట్లుగా మారింది. రాజకీయపరమైన చిత్రాలను తెరకెక్కించి వివాదాలపాలయ్యాడు. అంతేకాదు.. తన సినిమాల్లో ఏదో జోకర్? తరహాలో చూపించే పవన్? కళ్యాణ్? ఇప్పుడు ఎమ్మెల్యే అయ్యాడు. ఒక విధంగా చిరంజీవి కుటుంబానికి, ఆర్జీవీకి మధ్య వివాదాల బంధమే ఉంది. మొన్నటిదాకా జగన్?ను హీరోగా చూపించిన ఆర్జీవీకి.. ఇప్పుడు తెలుగు



ఇండస్ట్రీలో కొంత ఇబ్బందులు తప్పవనే టాక్?కూడా వినిపిస్తున్నది. ఇప్పటికే తెలుగు నిర్మాతలు, దర్శకులు ఏపీ సీఎం చంద్రబాబు దగ్గర క్యూ కట్టారు. తెలుగు సినీ రంగాన్ని చేతుల్లో ఉంచుకోవడమే ముందు నుంచీ చంద్రబాబుకు తెలిసిన విద్యే. ఇలాంటి సమయంలో ఆర్జీవీ ఎలాంటి పరిస్థితులు ఎదుర్కొంటారనే క్లైమాక్స్? అంతా సస్పెన్సే. ఇలాంటప్పుడు కొత్త దర్శకులు, నటీనటులకు వర్మ ఆఫర్? ప్రకటించారు. దానికి రెస్పాన్స్? బాగానే వచ్చినా.. వారందరినీ ఎలా తీర్చిదిద్దుతారనేదే అసలు పాయింట్?. ఇప్పటికే కొంత మేరకు నిర్మాతలు ఆర్జీవీ వైపు చూడటం లేదు. దీంతో సొంతంగా ఎంతో కొంత పెట్టుకుని సినిమాలు తీసే పరిస్థితి. ఇలాంటి సమయం ఆర్జీవీకి.. ఆయన అవకాశాలు ఇచ్చే కొత్తవారికి తేల్చుకోవాల్సిన సమయమే.

"రాజకీయాలు, రాజకీయ నేపథ్య సినిమాలకు ఇకపై దూరంగా ఉంటా. కొత్త టాలెంట్‌ను ప్రోత్సహించాలనుకుంటున్నా. ప్రేక్షకులకు నచ్చే సినిమా చేయాలని, సినిమా మేకింగ్‌లో కూడా ప్రేక్షకులను ఇన్‌వాల్వ్ చేయాలనుకుంటున్నా" అని వివాదస్పద దర్శకుడు రామ్‌గోపాల్ వర్మఅన్నారు. ఒకనొక సమయంలో అర్థవంతమైన చిత్రాలు చేసి సూపర్‌డూపర్ హిట్ చేసిన ఆయన కొంతకాలంగా ఆ బ్రాండ్‌కే దూరంగా ఉన్నారు. ఆర్‌జీవీ గొప్ప టెక్నీషియన్ అనే పేరును కొంతకాలంగా ఆయన ఎంచుకున్న కథలతో చెడగొట్టుకున్నారు. ఇప్పుడు రూట్ మార్చానని చెబుతున్నారు. ఈ మేరకు 'యువర్ ఫిల్మ్' (పేరుతో ఓ కొత్త కాన్సెప్ట్‌ను ఆయన లాంచ్ చేశారు. మెజారిటీ సభ్యులు ముఖ్యమంత్రిని ఎంచుకు న్నట్లు తమకు నచ్చే సినిమాను ఆడియన్స్ లైక్స్ ఆదారంగా డెమో క్రటిక్ విధానంలో చేయనున్నారు వర్మ. ఈ మేరకు శనివారం ఆయన విలేకర్ల సమావేశం ఏర్పాటు చేశారు. ఆయన మాట్లా డుతూ "ఏ సపోర్ట్ లేని ప్రతిభావంతులను ఎంకరేజ్ చేయాల న్నదే మా ఆలోచన. సినిమాకు సంబందించిన అన్నీ విభా గాల్లోనూ ది బెస్ట్ టాలెంట్ ఆడియన్స్ ద్వారానే గుర్తిస్తాం. అనంతరం వారితో మేం సినిమా తీస్తాం. క్రౌడ్ ఫండెడ్ ఆలోచన కూడా ఉంది' అని అన్నారు. ఇప్పుడు హీరోల రెమ్యూనిరేషన్స్ అసలు మ్యాటరే కాదు. స్టార్ హీరోల ఇమేజ్ తగ్గ సినిమాలు చేయలేను. వారి ఇమేజ్‌కి తగ్గ సినిమాలు నేను చేయలేను. గతంలో కూడా ఈ విషయం చెప్పాను. నాకు ఆ కెపాసిటీ లేదు. నేను ఎప్పుడు రియలిస్టిక్, డార్క్ జానర్ సినిమాలు చేశాను. జోనర్ బెస్ట్ సినిమాలనే చేశాను. వివేకం సినిమా పూర్తిగా చూడలేదు. అక్కడక్కడా సోషల్ మీడియాలో వివేకం సీన్స్ చూశాను. పిఠాపురంలో పోటీ అనే ట్వీట్ ఇరిటేట్ చేయాలని వేశాను" అని ఆర్‌జీవీ చెప్పారు.




అలాగే ఆస్కార్ అవార్డుల గురించి కూడా వర్మ మాట్లాడారు. ఆస్కార్ అవార్డుల వెనుక ఉన్నది మార్కెటింగ్ టెక్నిక్కె. దానికోసం ప్రయత్నించటంలో తప్పేమి లేదు. నేను ఎక్కువగా హాలీవుడ్ సినిమాలనే చూస్తాను. ఓపెన్ హైమర్ ఈ మ?ధ్య వచ్చిన బెస్ట్ మూవీ" అని తెలిపారు.

ఆంధ్రప్రదేశ్‌లో ఎన్నికల కోసం జనసేనతో పొత్తు పెట్టుకున్న టీడీపీ.. ఆ పార్టీకి కేవలం 24 సీట్లు కేటాయించడంపై సినీ దర్శకుడు రామ్‌గోపాల్ వర్మ తనదైన శైలిలో స్పందించారు. ఒక్క సీటు కిందికైనా, ఒక్క సీటు మీదికైనా పవన్‌కళ్యాణ్ మీద ట్రోల్స్ ఖాయమనే భయంతోనే పవన్ పార్టీకి 24 అసెంబ్లీ స్థానాలు కేటాయించారని ఆయన ఎద్దేవా చేశారు. ఈ మేరకు ఆయన తన అధికారిక ఎక్స్ ఖాతాలో ఒక పోస్ట్ పెట్టారు.

పొత్తులో భాగంగా జనసేనకు టీడీపీ 24 అసెంబ్లీ, మూడు లోక్‌సభ స్థానాలు కేటాయించింది. శనివారం ఉదయం టీడీపీ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు, జనసేన అధ్యక్షుడు పవన్‌కళ్యాణ్ ప్రెస్‌మీట్ పెట్టి ఎవరెన్ని స్థానాల్లో పోటీ చేస్తున్నారో వెల్లడించారు. ఈ నేపథ్యంలో జనసేనకు కేవలం 24 సీట్లే కేటాయించడంపై సినీ దర్శకుడు రామ్ గోపాల్ వర్మ సెటైర్‌లు వేశారు. జనం ట్రోల్ చేస్తారనే భయంతోనే పవన్ పార్టీకి 24 సీట్లు కేటాయించారని ఎద్దేవా చేశారు. '23 సీట్లిస్తే టీడీపీ లక్కీ నెంబర్ అని ట్రోల్ చేస్తారు. 25 సీట్లిస్తే పావలాకి పావలా సీట్లు ఇచ్చారని ట్రోల్ చేస్తారు. అందుకే మధ్యే మార్గంగా 24 సీట్లు ఇచ్చారు' అని ఆర్జీవీ సెటైర్లు వేశారు. జనసేనకు కేవలం 24 సీట్లు మాత్రమే కేటాయించడంపై సోషల్ మీడియాలో తీవ్రస్థాయిలో విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. జనసేన లేకుంటే టీడీపీ గెలువదంటూ గతంలో చెప్పిన పవన్ కళ్యాణ్.. ఇప్పుడు 24 అసెంబ్లీ, 3 లోక్‌సభ స్థానాలతో సరిపెట్టుకోవడం అంటే జనసేన కార్యకర్తలను అవమానించడమేనని నెటిజన్‌లు విమర్శిస్తున్నారు. పదేళ్ల చరిత్ర ఉండి, గత ఎన్నికల్లో 130 స్థానాల్లో పోటీ చేసి, ఇప్పుడు కేవలం 24 స్థానాలకే పరిమితం కావడం అంటే.. పవన్ చంద్రబాబు ట్రాప్‌లో పడ్డాడని కొంతమంది కామెంట్ చేస్తున్నారు.

# సూపర్ స్టార్ కూలి.. ఎంతవరకు వచ్చింది?



కోలీవుడ్ స్టార్ డైరెక్టర్ లోకేష్ కనగరాజ్ నెక్ట్స్ మూవీ సూపర్ స్టార్ రజినీకాంత్ తో చేయబోతున్న సంగతి తెలిసిందే. లోకేష్ సినిమాటిక్ యూనివర్స్ లో భాగంగానే ఈ చిత్రం రెడీ అవుతోంది. భారీ బడ్జెట్ తో పాన్ ఇండియా ప్రాజెక్ట్ గా కూలి మూవీని లోకేష్ సిద్ధం చేయబోతున్నారు. ఇప్పటికే ఈ మూవీ నుంచి టైటిల్ టీజర్ రిలీజ్ అయ్యి వైరల్ అయ్యింది. సూపర్ స్టార్ రజినీకాంత్ ఈ మూవీలో గ్యాంగ్ స్టార్ గా కనిపించబోతున్నట్లు తెలుస్తోంది. విశ్వం.. అల్ట్రా స్టైలిష్ మోడ్ లో గోపీచంద్ లోకేష్ సినిమాటిక్ యూనివర్స్ నుంచి మూవీ వస్తుందంటే ఎక్స్ పెక్టేషన్స్ పెరిగిపోతాయి. అలాంటిది ఈ సారి ఏకంగా సూపర్ స్టార్ రజినీకాంత్ని లోకేష్ రంగంలోకి దించుతున్నాడు. గత ఏడాది జైలర్ మూవీతో సూపర్ స్టార్ రజినీకాంత్ బ్లాక్ బస్టర్ హిట్ ని ఖాతాలో వేసుకున్నారు. దాని తర్వాత జై భీమ్ ఫేమ్ జ్ఞాన్ వేల్ దర్శకత్వంలో వేట్టయాన్ మూవీ చేస్తున్నారు. ఈ సినిమా పోస్ట్ ప్రొడక్షన్ వర్క్ ప్రస్తుతం జరుగుతున్నట్లు తెలుస్తోంది. మల్టీ స్టారర్ చిత్రంగా వేట్టయాన్ రాబోతోంది. తెలుగు, మలయాళీ, హిందీ భాషలకి చెందిన యాక్టర్స్ ఈ చిత్రంలో నటించారు. పాన్ ఇండియా ప్రాజెక్ట్ గానే ఈ సినిమా కూడా రాబోతోంది. ఆల్ మోస్ట్ ఈ ఏడాదిలోనే వేట్టయాన్ రిలీజ్ అయ్యే అవకాశం ఉంది. ఇదిలా ఉంటే లోకేష్, రజినీకాంత్ తో చేయబోయే కూలి సినిమా షూటింగ్ జులై 1 నుంచి మొదలు పెట్టబోతున్నాడంట. ప్రస్తుతం ఈ మూవీ ప్రీప్రొడక్షన్ వర్క్ జరుగుతోంది. అలాగే క్యాస్టింగ్ ని ఫైనల్ చేసే ప్రయత్నం చేస్తున్నారు. స్క్రిప్ట్ వర్క్ మొత్తం కంప్లీట్ అయిపోయిందట. త్వరలో ఈ సినిమాకి సంబంధించిన షూటింగ్ అప్డేట్స్ ని చిత్ర యూనిట్ అఫీషియల్ గా ఎనౌన్స్ చేసేఛాన్స్ ఉందంట. జైలర్ తో గత ఏడాది 600o కోట్ల కలెక్షన్స్ అందుకున్న సూపర్ స్టార్ రజినీకాంత్ లోకేష్ కనగరాజ్ మూవీతో 1000 కోట్ల మార్క్ ని అందుకుంటాడని ఆయన అభిమానులు అంచనా వేస్తున్నారు. లోకేష్ కనగరాజ్ కూడా ఈ సినిమాపై చాలా ఎక్కువ ఫోకస్ చేస్తున్నారు. లియో సినిమా కమర్షియల్ సక్సెస్ అందుకున్న సైతం కంటెంట్ పరంగా విమర్శలు ఎదురయ్యాయి. అయితే విజయ్ ఇమేజ్ కారణంగా సినిమాకి మంచి వసూళ్లు వచ్చాయి. ఈ నేపథ్యంలో రజినీకాంత్ తో చేస్తోన్న కూలి విషయంలో అలాంటి పొరపాట్లు లేకుండా చూసుకోవాలని లోకేష్ కనగరాజ్ గట్టిగా వర్క్ చేస్తున్నారు.



# ఆ మాటకొస్తే శ్రీరాముడు ఏకపత్నీవ్రతుడు


శ్రీరాముడు ఏకపత్నీవ్రతుడు. సజ్జనుడు. సద్గుణములు కలిగిన మంచి బాలుడు. అందుకే అతడు ప్రపంచంలోని పురుషులందరికీ ఆదర్శపురుషుడు. రాముడు మత్తుకు బానిస కానే కాదు. మగువకు అసలే చలించిపోడు. కానీ ఇలాంటి అన్ని లక్షణాలు ఉన్న ఒక ప్రముఖ హీరో ఇప్పుడు శ్రీరాముడిగా నటించడంపైనే సందేహాలు వ్యక్తం చేస్తున్నారు ప్రజలు. ఇటీవల ముఖేష్ అంబానీ క్రూయిజ్ షిప్ పార్టీకి అటెండయిన రణబీర్ కపూర్ మందు గ్లాసుతో కెమెరాకు చిక్కడంతో దానిని ఒక నెటిజన్ సోషల్ మీడియాల్లో షేర్ చేసి పరువు తీసాడు. ఇతడేనా శ్రీరాముడిగా నటించేది? ఇందుకు అర్హుడేనా? అని దీనిని అందరూ ప్రశ్నిస్తున్నారు. అసలు మా శ్రీరాముడు మందు ముట్టడు! అంటూ చేసిన ప్రచారం అంతా ఉత్తుత్తే. అది కేవలం పీఆర్ స్టంట్ మాత్రమేనంటూ సదరు హీరోగారిపై వ్యంగ్యాస్త్రాలు సంధిస్తున్నారు నెటిజనులు. అల్ట్రా స్టైలిష్ మోడ్ లో గోపీచంద్ నితేష్ తివారీ రామాయణంలో శ్రీరాముని పాత్రను పోషిస్తున్న రణబీర్ కపూర్ మద్యం, ధూమపానం, మాంసాహారాన్ని విడిచిపెట్టాడనేది గతంలో వచ్చిన ఓ ప్రకటన సారాంశం. కానీ అదంతా అబద్ధం అని ఇప్పుడు నిరూపణ అయింది. అతడు కంట్రోల్ లో లేడు. ఆల్కహాల్ సేవిస్తూ దొరికిపోయాడు! అంటూ క్రూయిజ్ షిప్ పార్టీ నుంచి ఒక ఫోటోని వైరల్ చేస్తున్నారు. అనంత్ అంబానీ - రాధిక మర్చంట్ ప్రీ వెడ్డింగ్ పార్టీ ఇటీవల ఇటలీలోని క్రూయిజ్ షిప్ లో అత్యంత వైభవంగా జరిగిన సంగతి తెలిసిందే. ఈ విహారయాత్రలో రణబీర్ కెమెరాలకు చిక్కాడు. ఈ పార్టీలో రణ్‌బీర్ సుహానా ఖాన్‌తో మాట్లాడుతున్నాడు.. ఆ ఇద్దరి పక్కనే షానాయ కపూర్ కూడా ఉంది. అలాగే ఇదే ఫోటోలో ముఖేష్ అంబానీ- ఆకాష్ అంబానీ కలిసి కనిపించారు. ఈ ఫోటోగ్రాఫ్ షేర్ అవుతున్న క్రమంలో రణబీర్ మందు మానలేదని, మాంసాహారాన్ని విడిచిపెట్టడని నెటిజనులు కామెంట్ చేస్తున్నారు. అతడు గొడ్డు మాంసం మానేయలేడంటూ ఒక అభిమాని తీవ్రంగా వ్యాఖ్యానించాడు. అది జీడిపప్పు రసం అని పీఆర్ ద్వారా కథనాలు రాబోతున్నాయి అని ఒక నెటిజన్ కామెంట్ చేయగా.. అతను విస్కీ గ్లాస్ నుండి టీ తాగుతున్నాడని పిఆర్ చెబుతుంది అంటూ మరొకరు సెటైర్ వేసారు.

# ఆమెకు అసభ్యకర మెసేజ్‌లు.. హీరో అభిమాని హత్య వెనక!?

తన అభిమానిని హత్య చేయించాడనే ఆరోపణలతో ప్రముఖ కన్నడ హీరో దర్శన్ అరెస్ట్ అయినట్టు కన్నడ మీడియాలో కథనాలు వచ్చిన సంగతి తెలిసిందే. భార్య ఉండగా ప్రియురాలితో హీరో దర్శన్ షికార్ చేస్తున్నాడంటూ దర్శన్ పై సదరు అభిమాని రేణుకా స్వామి బహిరంగంగా కామెంట్లు చేయడంతో అసలు వివాదం మొదలైంది. కానీ ఈ కేసులో ఇప్పుడు కొత్త కోణంపై కన్నడ మీడియా కథనాలు ఆశ్చర్యపరుస్తున్నాయి. దర్శన్ ప్రియురాలిగా ప్రచారమవుతున్న నటి పవిత్ర గౌడకు అసభ్యకర మైన సందేశాలు పంపినందున రేణుకా స్వామిని దర్శన్ తన సమక్షంలోనే హత్య చేయించాడని కథనాలొస్తున్నాయి. ఇప్పటికే పోలీసులు దర్శన్ సన్నిహితులు పట్టనగెరె వినయ్, కిరణ్, మధు, లక్ష్మణ్, ఆనంద్, రాఘవేంద్ర సహా 10 మందిని అరెస్ట్ చేశారు. అయితే ఈ హత్య వెనక రకరకాల కోణాల గురించి కన్నడ మీడియాలో కథనాలొస్తున్నాయి. పూర్తి వివరాల్లోకి వెళితే.. మృతుడు రేణుకా స్వామి కర్నాటక చిత్రదుర్గకు చెందిన మెడికల్ షాపులో పనిచేస్తున్నాడని సమాచారం. అతడు పవిత్రతో దర్శన్ ఎఫైర్ ని ప్రశ్నించడం హీరోలో ఆగ్రహానికి కారణమైందని, దీనివల్లనే కొందరి సాయంతో రేణుకా స్వామిని హత్య చేయించాడని ప్రచారం సాగుతోంది. దర్శన్ అరెస్ట్ అనంతరం బెంగళూరు నగర కమిషనర్ బి దయానంద మీడియాతో మాట్లాడుతూ.. జూన్ 9న రేణుకా స్వామి మృతదేహం లభ్యమైం దని.. ఈ కేసులో పది మందికి పైగా అరెస్టు చేశామని.. ఒక నటుడిని అదుపులోకి తీసుకున్నామని.. విచారణ అనంతరం చర్యలు తీసుకుంటామని చెప్పారు. మృతుడు రేణుకాస్వామికి 33 ఏళ్లు. తదుపరి విచారణ తర్వాతే మరింత సమాచారం చెప్పగలం అని, మృతుడు పవిత్రకు అవమానకరమైన సందే శాలు పంపినట్లు ప్రాథమిక దర్యాప్తులో తేలిందని బెంగళూరు నగర కమిషనర్ తెలిపారు. అల్ట్రా స్టైలిష్ మోడ్ లో గోపీచంద్ షూటింగ్ కోసం మైసూరులోని రాడిసన్ బ్లూ ప్లాజా హోటల్‌లో ఉన్న సమయంలో



ఉదయం 8.30 గం.లకు పోలీసులు దర్శన్‌ని అరెస్ట్ చేసారు. కన్నడ మీడియా కథనాల ఆధారంగా, దర్శన్ సహాయకులు కొందరు రేణుకా స్వామిని దర్శన్ సమక్షంలోనే హత్య చేసి మృతదేహాన్ని కామాక్షి పాళ్య ఏరియాలోని ఒక డ్రైనేజీలో పడవేశారని కథనాలొచ్చాయి. పోలీసులు మృతదేహాన్ని గుర్తించినప్పుడు దానిని కుక్కలు తినేశాయి. సమీపంలోని అపార్ట్‌మెంట్‌లోని సెక్యూరిటీ గార్డు గమ నించి అధికారులను అప్రమత్తం చేయడంతో అసలు విషయం వెలుగులోకి వచ్చింది. అంతేకాదు మృతుడి శరీరంపై 15 చోట్ల గాయాలున్నాయని, ముఖంపై దారుణంగా కొట్టారని.. ప్రైవేట్ పార్ట్ పైనా గాయమైందని స్వామి పోస్ట్ మార్టం వెల్లడించినట్టు కన్నడ మీడియా కథనాలు ప్రచురించింది. అంతేకాదు.. లా అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ వేగంగా స్పందించి హత్యకు గురైన రేణుకా స్వామి కాల్ డిటైల్ రికార్డ్స్ ద్వారా చాలా విషయాలపై దర్యాప్తు సాగించారు. సైబర్ క్రైమ్ అధికారులు అతడి సోషల్ మీడియా ఖాతాలను కూడా యాక్సెస్ చేశారు. సామాజిక మాధ్యమాల్లో అతడు దర్శన్ స్నేహితు రాలైన పవిత్ర గౌడకు అసభ్యకరమైన సందేశాలు పంపాడని పోలీసులు చెబుతున్నట్టు కథనాలొస్తున్నాయి. నటి కం ఫ్యాషన్ డిజైనర్ అయిన పవిత్ర గౌడతో దర్శన్‌కు ఎఫైర్ ఉందని గతంలోను మీడియాలో పలుమార్లు పుకార్లు వచ్చాయి.. కన్నడ నటుడు దర్శన్ భార్య విజయ లక్ష్మి ఆ ఇద్దరి స్నేహంపైనా సీరియస్‌గా ఉన్నారు. ఓసారి పవిత్ర వివాదాస్పద ఇన్‌స్టాగ్రామ్ పోస్ట్‌పై తీవ్రంగా మండిపడ్డారు. సోషల్ మీడియాల్లో సంజయ్ సింగ్ అనే మరో వ్యక్తితో పవిత్ర ఫోటోలను చూపిస్తూ దర్శన్ భార్య ప్రశ్నించారు. పవిత్ర భర్త నైతిక స్థితిని ప్రశ్నించినట్టు కన్నడ మీడియా చెబుతోంది. దీంతో అతడిని కూడా పోలీసులు ప్రశ్నిస్తున్నారు. ఒకానొక సందర్భంలో దర్శన్ భార్య పవి త్రను సోషల్ మీడియాల వేదికగా ఇలా ప్రశ్నించారు. ఈ స్త్రీ వేరొకరి భర్త ఫోటోని సోషల్ మీడియాల్లో పోస్ట్ చేసే ముందు తను స్పృహలోకి రావాలని నేను ఆశిస్తున్నాను.














శ్రీశ్రీశ్రీ రాజావారు

ఫొటోలు: హర్షవర్ధన్

www.suryaa.com cinema@suryaa.com
సినిమా ప్రత్యేక అనుబంధం
సూర్య చిత్ర
ENTERTAINMENT UNLIMITED



అరియానా గ్లోరీస్